AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 162 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 21-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు



కాంగ్రెస్‌తో విభేదాల వేళ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు

## భారీ వ్యయంతో టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా 'మెగా డ్యామ్' నిర్మాణం

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మెగా డ్యామ్ నిర్మాణాన్ని ప్రారంభించిన చైనా ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన చైనా ప్రధాని లి కియాంగ్



ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని డ్రాగన్ కంట్రీ చైనా ప్రారంభించింది. టిబెట్, భారత్ గుండా ప్రవహించే బ్రహ్మపుత్ర నదిపై చైనా ఈ మెగా-ఆనకట్ట నిర్మాణాన్ని మొదలుపెట్టింది. మిగతా 2లో

## భారత్ పాక్ ఘర్షణను నేనే ఆపా..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆపరేషన్ సిందూర్ పై కీలక వ్యాఖ్యలు చేశారు.

మే నెలలో భారత్ పాక్ మధ్య జరిగిన ఘర్షణలో ఐదు జెట్లు కూలిపోయాయని తెలిపారు.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఆపరేషన్ సిందూర్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. మే నెలలో భారత్ పాక్ మధ్య జరిగిన ఘర్షణలో మిగతా 2లో

## వర్షాకాలంలోనూ అమరావతి పనుల జోరు తగ్గొద్దు



- రాజధాని అమరావతి నిర్మాణ పనులపై పురపాలకశాఖ మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు.
- పనుల పురోగతిపై సీఆర్డీఏ, ఏడీసీ ఇంజినీర్లతో చర్చించారు. మిగతా 2లో

## వాళ్లు నన్ను చంపాలని చూశారు.. కానీ ఆయనే కాపాడారు

రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టాం

నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి: సీఎం చంద్రబాబు

నక్సలైట్లు తనను చంపాలని చూశారని, కానీ ఆ వెంకటేశ్వరస్వామినే కాపాడారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

తిరుపతి లో పర్యటించిన ఆయన పలు కీలక విషయాలు ప్రజలతో పంచుకున్నారు.

తానెప్పుడూ హత్యా రాజకీయాలు చేయాలని అనుకోలేదని, అలా అనుకుని ఉంటే ఎవరినీ వదలిపెట్టేవాడిని కాదన్నారు.

ఎన్నికలకు ముందు వైఎస్ వివేకానందారెడ్డి ని చంపి గుండె పోటు అంటూ వైసీపీ నేతలు డ్రామాలు అడారని గుర్తు చేశారు.

నేరచరితులు రాజకీయాల్లోకి వచ్చారని, ఇంట్లో చెత్తను తీసినట్టే వాళ్లను కూడా తీయాలని చెప్పారు.

నక్సలైట్లు తనను చంపాలని చూశారని, కానీ ఆ వెంకటేశ్వరస్వామినే కాపాడారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతి లో పర్యటించిన ఆయన పలు కీలక విషయాలు ప్రజలతో పంచుకున్నారు. తానెప్పుడూ హత్యా రాజకీయాలు మిగతా 2లో



## పెద్దిరెడ్డి కుటుంబంపై కక్ష తీర్చకుంటున్నారు




- ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు.
- పెద్దిరెడ్డి కుటుంబంపై టీడీపీ కక్ష తీర్చుకుంటున్నారని విమర్శించారు.

## జగన్ వెంట్రుక కూడా పీకలేరు..



- అలా చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై మాజీ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు.
- గతంలో తాను పవన్‌పై చేసిన కామెంట్లను సమర్థించుకున్నారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై మాజీ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## అక్రమ అరెస్టుల ఉసురు చంద్రబాబుకు తగులుతుంది

లిక్కర్ స్కాం అనేది చంద్రబాబు హయాంలో జరిగింది

చంద్రబాబు ప్రభుత్వ కుట్రలు పరాకాష్టకు చేరాయి. కక్షసాధింపు కుతంత్రాల్లో తాజా అంకానికి టీడీపీ కూటమి సర్కారు తెరతీసింది.

వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అక్రమ అరెస్టుకు తెగబడింది.



విజయవాడ: చంద్రబాబు ప్రభుత్వ కుట్రలు పరాకాష్టకు చేరాయి. కక్షసాధింపు కుతంత్రాల్లో తాజా అంకానికి టీడీపీ కూటమి సర్కారు తెరతీసింది. మిగతా 2లో

## ఏఏఐబీ దర్యాప్తుపై నాకు పూర్తి నమ్మకముంది

15 పేజీలతో ప్రాథమిక నివేదికను సమర్పించింది.

అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఊహాజనిత కథనాలను ప్రచురించాయని పేర్కొంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు భారత పైలట్ల సమాఖ్య (ఎఫ్ఐపీ) లీగల్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎయిరిండియా విమాన ప్రమాదంపై తప్పుడు కథనాలు, ఊహాగానాలు ప్రచారం చేయొద్దని పాశ్చాత్య మీడియా వర్గాలను కోరారు.



అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై ఊహాజనిత కథనాలను మిగతా 2లో

## లిక్కర్ కేసులో ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు



- లిక్కర్ స్కామ్ కేసు లో ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు.
- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్, రిమాండ్‌పై ఆయన గుంటూరులో స్పందించారు.

## మద్యం మాఫియా రంగంలోకి దిగింది

రోజా, భాను ప్రకాశ్ ఇద్దరూ ఏ మాత్రం తగ్గకుండా పరస్పరం ఘాటు వ్యాఖ్యలు చేసుకున్నారు.

చెన్నైలో ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో మాజీ మంత్రి రోజా, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మధ్య మాటలు చెలరేగిన విషయం తెలిసిందే.

గాలి భాను ప్రకాశ్ చేసిన వ్యాఖ్యలపై రోజా కంటతడిపెట్టుకున్నారు.

దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే భాను ప్రకాశ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు

రోజాపై గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యలు అత్యంత హేయం.

రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగానూ పని చేసిన రోజాను అసభ్యకరమైన పదజాలంతో దూషించారు.

మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా జరిగింది."

అని జగన్ ట్వీట్ చేశారు

ఎమ్మెల్యే భాను ప్రకాశ్‌ను అరెస్ట్ చేయాలి

మహిళలకు ఏ మాత్రం రక్షణ లేదు

నోరు మూయించడానికే నిస్సిగ్గుగా వ్యాఖ్యలు

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది



చెన్నైలో ఇసుక అక్రమ రవాణా వ్యవహారంలో మాజీ మంత్రి రోజా, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాశ్ మధ్య మాటలు చెలరేగిన విషయం తెలిసిందే.రోజా, భాను ప్రకాశ్ ఇద్దరూ ఏ మాత్రం తగ్గకుండా పరస్పరం మిగతా 2లో

## జగన్ లూటీ చేసిన ప్రజాధనాన్ని కక్కిస్తాం

ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు

అనకాపల్లి జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

చోడవరం నియోజకవర్గంలో మంత్రి నిమ్మల పర్యటన

ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలును వివరించిన వైనం




చోడవరం: అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, ఎమ్మెల్సీ చిరంజీవిరావుతో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారుచోడవరం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు."రాష్ట్రంలో ఐదేళ్లలో ఇచ్చే పింఛన్లతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టవచ్చు. మిగతా 2లో

## భారీ వ్యయంతో టిబెట్‌లోని బ్రహ్మపుత్ర నదిపై చైనా 'మెగా డ్యామ్' నిర్మాణం

ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమానికి చైనా ప్రధాని లి కియాంగ్ హాజరయ్యారని అక్కడి మీడియా తెలిపింది.టిబెట్‌లోని యార్లుంగ్ త్సాంగ్పో (బ్రహ్మపుత్ర) నదిపై ఈ ప్రాజెక్టును బీజింగ్ డిసెంబర్‌లో ఆమోదించింది. "ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తు ప్రధానంగా వినియోగం కోసం ఇతర ప్రాంతాలకు ప్రసారం చేయడం జరుగుతుంది. అదే సమయంలో టిబెట్‌లోని స్థానిక విద్యుత్ అవసరాలను కూడా తీరుస్తుంది" అని ఆగ్నేయ టిబెట్‌లోని నైంగ్చిలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమం తర్వాత వార్తా సంస్థ జిన్హువా నివేదించింది.కాగా, ఈ ప్రాజెక్టు నిర్మాణంపై భారత్, బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న డ్రాగన్ కంట్రీ మాత్రం మొండిగా ముందుకు వెళ్లడం గమనార్హం. ఎందుకంటే ఇది ఇరు దేశాల్లోని దిగువన ఉన్న లక్షలాది మంది ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది.టిబెట్‌లోని ఈ ప్రాజెక్టు గురించి జనవరిలో చైనాతో ఆందోళన వ్యక్తం చేశామని భారత్ తెలిపింది. దేశ ప్రయోజనాలను కాపాడుకోవడానికి పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. "బ్రహ్మపుత్ర నది దిగువ ప్రాంతాలలో జరిగే కార్యకలాపాల వల్ల దాని దిగువ ప్రాంతాల ప్రయోజనాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాను కోరడం జరిగింది" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. పర్యావరణపరంగా సున్నితమైన టిబెటన్ పీఠభూమిలో ఇటువంటి మెగా ప్రాజెక్టుల కోలుకోలేని ప్రభావం గురించి దిగువ ప్రాంతాల ఆందోళనలతో పాటు, పర్యావరణవేత్తలు కూడా హెచ్చరించారు. ఇక, ఈ ప్రాజెక్టులో భాగంగా చైనా ఐదు జలవిద్యుత్ కేంద్రాలను నిర్మించాల్సి ఉంటుందని, మొత్తం పెట్టుబడి దాదాపు 1.2 ట్రిలియన్ యువాన్లు (సుమారు రూ.14లక్షల కోట్లు) ఉంటుందని జిన్హువా తెలిపింది.

## భారత్ పాక్ ఘర్షణను నేనే ఆపా..

ఐదు జెట్లు కూలిపోయాయని తెలిపారు.వాటిని గాలిలోనే పేల్చేశారని చెప్పారు. వైట్ హౌస్ లో రిపబ్లికన్ సెనేటర్లకు ఇచ్చిన విందులో ట్రంప్ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ టైంలో ఐదు విమానాలను గాలిలోనే పేల్చి వేసినట్టు భావిస్తున్నానని తెలిపారు. అయితే ఏ దేశ విమానాలు కూలిపోయాయనే విషయంపై ట్రంప్ క్లారిటీ ఇవ్వలేదు.తన జోక్యం తర్వాతే భారత్ పాక్ మధ్య ఘర్షణ ఆగిపోయినట్టు మరోసారి పునరుద్ఘాటించారు. తమ ప్రభుత్వం ఆరు నెలల్లోనే ఎన్నో విజయాలు సాధించిందని కొనియాడారు. అనేక తీవ్రమైన యుద్ధాలను ఆపామని నొక్కి చెప్పారు. ట్రంప్ తాజా వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందించారు. ట్రంప్ కామెంట్స్ పై ప్రధాని మోడీ పార్లమెంటులో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన నోటి దురుసుతో భారత్‌పై వ్యాఖ్యలు చేసి మరోసారి వార్తల్లో నిలిచారు. భారత్–పాక్ మధ్య యుద్ధాన్ని ఆపినట్లు ట్రంప్ పాత పాటే పాడారు. ఈసారి మరో అడుగు ముందుకేసి.. ఐదు జెట్‌లు కూలినట్టు తనకు సమాచారం ఉందని ట్రంప్ చెప్పారు. అయితే, కాల్పులు విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదని ప్రధాని మోదీ స్వయంగా ట్రంప్‌తోనే చెప్పినప్పటికీ అధ్యక్షుడి వైఖరిలో ఎలాంటి మార్పు లేకపోవడం? గమనార్హం.భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తామే ఆపామని ట్రంప్ తెలిపారు. యుద్ధ సమయంలో విమానాలు కూల్చేశారని వ్యాఖ్యానించారు. ఐదు జెట్‌లు కూలినట్టు తనకు సమాచారం ఉందన్నారు.

## జగన్ వెంట్రుక కూడా పీకలేరు..

ఓ టీవీ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ..గతంలో తాను పవన్‌పై చేసిన కామెంట్లను సమర్ధించుకున్నారు.జగన్ వేలికి ఉన్న వెంట్రుకను కూడా పవన్ కల్యాణ్ పీకలేడని గతంలో రోజా వ్యాఖ్యానించగా అందులో తప్పేముందని అన్నారు. ఇప్పుడు కూడా పవన్ కల్యాణ్‌ను ఛాలెంజ్ చేస్తున్నానని 175 సీట్లలో పోటీ చేసి గెలవాలని అన్నారు. జగన్ మోహన్ రెడ్డిని ఓడించేందుకే పవన్ కల్యాణ్ పనిచేశాడని అన్నారు.మోడీ కాళ్లు పట్టుకుని, లోకేష్ కాళ్లుపట్టుకుని గెలిచాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. తన పార్టీ కార్యకర్తలకు కానీ తన కులానికి చెందిన నాయకుల కోసం కానీ పవన్ ఏమీ చేయలేదని అన్నారు.

## లిక్కర్ కేసులో ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

లిక్కర్ స్కామ్ కేసు లో ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్, రిమాండ్‌పై ఆయన గుంటూరులో స్పందించారు.లిక్కర్ స్కామ్‌ను సిట్ దర్యాప్తు చేస్తోందని, ఎంత మందికి లింకులు ఉన్నాయో మొత్తం బయటకొస్తాయన్నారు. లిక్కర్ స్కాం మాత్రమే కాదు రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై, ఇతర అవినీతి వ్యవహారాలలో భాగమైన ప్రతిఒక్కరిపై చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి సత్యకుమార్ హెచ్చరించారు.గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడిందని సత్యకుమార్ మండిపడ్డారు. బనకచర్ల వివాదంపై స్పందించిన ఆయన.. మిగులు జలాలు విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో ఏపీ గవర్నమెంట్ ఆచితూచి అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ విషయంలో ఎవ్వరు ఎమోషన్స్‌తో వ్యవహరించకుండా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించామన్నారు. ప్రభుత్వ వైద్యులు సమయ పాలన పాటించాలని సూచించారు. లేనిపక్షంలో మెమోలు జారీ చేస్తామని చెప్పారు. విదేశాల్లో వైద్య, విద్యను అభ్యసించిన వారికి ఎన్ఎంసీ గైడ్ లైన్స్, కోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి వారికి న్యాయం చేసేందుకు రెడీగా ఉన్నామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.

## వర్షాకాలంలోనూ అమరావతి పనుల జోరు తగ్గొద్దు

అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణ పనులపై పురపాలకశాఖ మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిపై సీఆర్డీఏ, ఏడీసీ ఇంజినీర్లతో చర్చించారు. భవనాలు, రోడ్లు, ఇతర నిర్మాణాల గురించి తెలుసుకున్నారు.కార్మికులు ఉపయోగిస్తున్న యంత్రాల గురించి అధికారులు ఆయనకు వివరించారు. వర్షాకాలంలోనూ పనుల్లో జాప్యం ఉండకూడదని నారాయణ ఆదేశించారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

## పెద్దిరెడ్డి కుటుంబంపై కక్ష తీర్చకుంటున్నారు

ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు. పెద్దిరెడ్డి కుటుంబంపై టీడీపీ కక్ష తీర్చుకుంటున్నారని విమర్శించారు.క్షక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మిథున్ రెడ్డి అరెస్ట్ జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే కేసును క్రియేట్ చేసి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసిందన్నారు. జగన్‌కు సన్నిహితంగా ఉంటున్నారనే కేసులు పెట్టి ఆయనను వేధిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితి కనిపిస్తోందని అన్నారు.జగన్ కన్నా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని కానీ అవన్నీ పక్కన పెట్టి వైసీపీని ఏ విధంగా నాశనం చేయాలనే ఏకైక ధృక్పథంతోనే పనిచేస్తున్నారని విమర్శించారు. వైసీపీ నాయకులు, సానుభూతి పరులపై అక్రమ కేసులు పెట్టేందుకే పోలీస్ శాఖ పనిచేస్తుందని మండిపడ్డారు. అన్నీ తప్పుడు కేసులే అని విమర్శించారు. ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ కేసులు పెట్టి అణిచివేయాలనే ప్రయత్నం జరుగుతుదన్నారు. చంద్రబాబు, లోకేష్‌లకు ఎవరితో గొడవలు ఉన్నాయో వారందిరినీ లిక్కర్ కేసులో ఇరికిస్తున్నారని ఆరోపించారు.

## రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపావ్‌లావ్‌స్కీ–కామ్చాట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

## కాంగ్రెస్‌తో విభేదాల వేళ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్‌తో విభేదాల వేళ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. 'శాంతి, సామరస్యం, జాతీయ అభివృద్ధి' అంశపై కొచ్చిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నింటికంటే దేశమే ముందుండాలని, పార్టీలు కేవలం మెరుగైన దేశాన్ని నిర్మించే సాధనాలు మాత్రమేనని చెప్పారు. జాతీయ భద్రత దృష్ట్యా రాజకీయ పార్టీలు ఒకదానితో ఒకటి సహకరించుకోవాలని నొక్కి చెప్పారు. మీ మొదటి విధేయత ఏమిటన్న ప్రశ్నకు థరూర్ బదులిస్తూ తన దృష్టిలో దేశమే ముందని, పార్టీలు దేశాన్ని మెరుగుపరిచే సాధనాలు మాత్రమేనని చెప్పారు. ఏ పార్టీకి చెందిన వారైనా పార్టీ లక్ష్యం సొంత మార్గంలో మెరుగైన భారతదేశాన్ని సృష్టించడమేనని అన్నారు. ఆపరేషన్ సిందూర్, దేశ రక్షణకు సంబంధించిన విషయాల్లో ప్రధానమంత్రి మోదీకి మద్దతు ఇవ్వడంపై తాను ఎదుర్కొన్న విమర్శలను ప్రస్తావిస్తూ.. మన సాయుధ దళాలకు, ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ తాను తీసుకున్న వైఖరిపై చాలామంది తనను విమర్శించారని గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ తాను తన వైఖరికే కట్టుబడి ఉంటానని చెప్పారు. ఎందుకంటే దేశానికి ఇది సరైనదని తాను నమ్ముతానని చెప్పారు. కాంగ్రెస్ నాయకత్వంతో థరూర్‌కు ఉన్న బంధంపై ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. తమ పార్టీలో కొన్ని విలువలు, నమ్మకాలు ఉన్నాయని, కానీ జాతీయ భద్రత దృష్ట్యా తాము ఇతర పార్టీలకు సహకరించాలని, అయితే, కొన్నిసార్లు పార్టీలు అది తమకు నమ్మక ద్రోహంగా భావిస్తాయని, అప్పుడు సమస్యగా మారుతుందని వివరించారు.

# మద్యం మాఫియా రంగంలోకి దిగింది

ఘాటు వ్యాఖ్యలు చేసుకున్నారు. అయితే గాలి భాను ప్రకాశ్ చేసిన వ్యాఖ్యలపై రోజా కంటతడిపెట్టుకున్నారు. దీంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే భాను ప్రకాశ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. రోజాపై గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యలు అత్యంత హేయం. రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగానూ పని చేసిన రోజాను అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా జరిగింది." అని జగన్ ట్వీట్ చేశారు."వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసే ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటి నుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం టీడీపీకి ఒక బ్రాండ్‌గా మారింది." అని జగన్ మండిపడ్డారు.వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఖండించారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమమన్నారు వైఎస్ జగన్. ఈ మేరకు ఆదివారం ( జులై20) వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టుని ఖండిస్తున్నాం. ఇది పూర్తిగా అక్రమ కేసు. ప్రజల తరపున పోరాడే వారి గొంతు మూయించే కార్యక్రమం తప్ప మరొకటి కాదు . వరుసగా మూడు సార్లు ఎంపీగా ఎన్నికైన మిథున్ రెడ్డిని బలవంతపు వాంగ్మూలం ద్వారా తప్పుడు కేసులో ఇరికించారు. టీడీపీ ప్రభుత్వపు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికే మిథున్‌ని అరెస్టు చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య.లేని లిక్కర్ స్కాంని ఉన్నట్టుగా చూపించి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కేసు అంతా ప్రలోభాలు, బెదిరింపులు, థర్డ్ డిగ్రీ ద్వారా తప్పుడు వాంగ్మూలాలు తీసుకుని నడిపిస్తున్నదే. చంద్రబాబు తన హయాంలో చేసిన మద్యం కుంభకోణంలో బెయిల్ మీద ఉన్నారు. చంద్రబాబు తన 2014-19 కాలంలో మద్యం పాలసీలో అక్రమాలకు పాల్పడ్డారు. దానికి సంబంధించి ఆధారాలతో సహా కేసు నమోదైంది. ఆ కేసును కొట్టేయించేందుకు, ఇప్పటి పాలసీని సమర్ధించుకునేందుకు ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.ఒకవైపు చంద్రబాబు తప్పు చేస్తూనే మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూపొందించిన పాలసీని తప్పుబడుతున్నారు. ప్రస్తుతం తన గత హయాంలోని అవినీతి పద్ధతులను పునః ప్రారంభించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా బెల్టుషాపులు,పర్మిట్ రూమ్‌లు వెలిశాయి.మా హయాంలో వేలాది బెల్టుషాపులు, పర్మిట్ రూమ్‌లను మూసివేయించాం. మద్యం దుకాణాలను కూడా గణనీయంగా తగ్గించాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిన ఆ చర్యలను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది.

మద్యం మాఫియా రంగంలోకి దిగింది

వైన్ షాపులకు లైసెన్స్ మంజూరు విషయంలో మాఫియాదే పైచేయి అయింది. మా హయాంలో పారదర్శకంగా జరిగిన ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేశారు. రాష్ట్రంలో ఎల్లోమీడియాను అడ్డం పెట్టుకుని రాజకీయ కక్షసాధింపులకు దిగుతున్నారు.చంద్రబాబు మద్యం స్కాంతో సహా అనేక తీవ్రమైన అవినీతి కేసుల్లో ఉన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు తన మీద ఉన్న కేసుల దర్యాప్తును నిలిపివేశారు. ఆ విషయాల నుండి దృష్టి మళ్ళించడానికి మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు' అని పేర్కొన్నారు. మహిళలను అసభ్యకర పదజాలంతో దూషించటం టీడీపీకి ఆనవాయితీ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దుయ్యబట్టారు. 'మాజీమంత్రి ఆర్‌కే రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయం. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకు ఓర్చుకోలేక, నా సోదరి, రెండుసార్లు ఎమ్మెల్యేగాను, మంత్రిగాను పనిచేసిన ఆర్‌కే రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ లో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఏమన్నారంటే..

మహిళలకు ఏ మాత్రం రక్షణ లేదు

రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండాపోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. వారికి ఏ విధంగానూ న్యాయం జరగడం లేదు. ఇకనైనా మాజీ మంత్రి ఆర్‌కే రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.. అని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

నోరు మూయించడానికే నిస్సిగ్గుగా వ్యాఖ్యలు

'వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసే ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటినుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం తెలుగుదేశం పార్టీ కి ఒక బ్రాండ్‌గా మారింది. ధైర్యంగా మాట్లాడే మహిళలను భయపెట్టి వారి నోరు మూయించడానికే నిస్సిగ్గుగా అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో పాటు విమర్శించడాన్ని ఆ పార్టీ నాయకులు ఒక ఆనవాయితీగా పెట్టుకున్నారు' అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది

ఆ కోవలోనే ఏడాది కాలంగా అనేకమంది మహిళా నాయుకులను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్‌కే రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది?, టీడీపీ గూండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మరిచి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజిని, కృష్ణా జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతోపాటు మా పార్టీ కి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటుచేసుకున్నాయి.. అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

# వాళ్లు నన్ను చంపాలని చూశారు.. కానీ ఆయనే కాపాడారు

చేయాలని అనుకోలేదని, అలా అనుకుని ఉంటే ఎవరినీ వదలిపెట్టేవాడిని కాదన్నారు. ఎన్నికలకు ముందు వైఎస్ వివేకానందారెడ్డి ని చంపి గుండె పోటు అంటూ వైసీపీ నేతలు డ్రామాలు ఆడారని గుర్తు చేశారు. నేరచరితులు రాజకీయాల్లోకి వచ్చారని, ఇంట్లో చెత్తను తీసినట్టే వాళ్లను కూడా తీయాలని చెప్పారు. తాను నక్సలిజం, ఫ్యాక్షన్ మతకలహాలపై పోరాటం చేశానని సీఎం చంద్రబాబు తెలిపారు.రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చాలంటే ముందు స్వచ్ఛాంధ్రగా తయారు చేయాలని చెప్పారు. క్వాంటమ్ వ్యాలీకి కేరాఫ్ అడ్రస్‌గా అమరావతిని మార్చుతామన్నారు. రాష్ట్ర రాజధానిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి ఏఐని అభివృద్ధి చేస్తామని చెప్పారు. తిరుపతిలో ప్రఖ్యాత విద్యా సంస్థలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయబోతున్నామని తెలిపారు. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చని తెలిపారు. వాతావరణాన్ని ముందుగా తెలుసుకునేందుకు త్వరలో ఓ యాప్‌ను తీసుకురాబోతున్నామన్నారు. 700 ప్రభుత్వ సేవలను ఆగస్టు 15 నాటికి వాట్సాప్ ద్వారా అందిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు.ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు."అమరావతిలో క్యాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తాం. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తాం.నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయలేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా..?" అని చంద్రబాబు ప్రశ్నించారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఎక్కువగా ఉపయోగిస్తే ప్రజలు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు.

# జగన్ లూటీ చేసిన ప్రజాధనాన్ని కక్కిస్తాం

గత వైకాపా ప్రభుత్వం మూడు రాజధానులు అని చెప్పి.. ఒక్క రాజధానికి కూడా ఇటుక ముక్క పేర్చలేదు. జగన్ హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలన్నీ తరిమేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిచేస్తూ.. చంద్రబాబు పాలనను గాడిలో పెడుతున్నారు. గత ఐదేళ్లలో ఇసుక, భూములు, గనులు, లిక్కర్‌ను లూటీ చేశారు. జగన్ లూటీ చేసిన ప్రజాధనాన్ని కక్కిస్తాం" అని మంత్రి అన్నారు.ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా, పెంచిన పెన్షన్లను ఇంటివద్దకే అందిస్తున్నామని అన్నారు. ఏపీలో ఐదేళ్లలో ఇచ్చే పెన్షన్ సొమ్ముతో ఐదు పోలవరం ప్రాజెక్టులు నిర్మించవచ్చని, ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా రాజీపడకుండా పెన్షన్ అందిస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని విమర్శించారు. "మూడు రాజధానులు అన్నారు... ఒక్క రాజధాని కూడా కట్టలేదు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను తరిమేశారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూములు... ఇలా అన్నీ కొల్లగొట్టారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిదిద్దుతూ వస్తోంది" అని నిమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మలతో పాటు ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.డిసెంబర్ వరకు సివిల్ కన్స్ట్రక్షన్ మొత్తం పూర్తి అవుతుంది. 2026లో మాన్యుఫాక్చరింగ్ మొదలవుతుంది. ఇంజన్లు, బోగీలు, మెట్రో ట్రైన్స్ తయారీ జరుగుతుంది. అతి పెద్ద మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిలుస్తుంది. భారత్ లోనే అతిపెద్ద మెగా మ్యాన్ ఫ్యాక్టరీగా కాజిపేట్‌ను రూపొందిస్తున్నాం.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాలతో మరింత అభివృద్ధి చేస్తాం' అని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 40 ఏళ్ల ఓరుగల్లు వాసుల కల సాకారమైందన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. ' వ్యాగన్ తయారీ, కోచ్‌ల తయారీ, ఓవర్ హాలింగ్ మూడు యూనిట్లు మంజూరు చేశాం. మూడువలే మందికి నేరుగా ఉపాధి కలుగుతుంది. ఓరుగల్లు అభివృద్ధి కోసం కేంద్రం ఎన్నో నిధులు ఇచ్చింది. మోదీ గ్యారంటీ అంటే తప్పకుండా నెరవేరతుంది. వేయి స్తంభాల మంటపం, రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశాము.త్వరలో వరంగల్‌కు ఎయిర్‌పోర్ట్ వస్తుంది. వరంగల్‌కు మోదీ ఏం ఇచ్చారో.. వరంగల్‌కు వచ్చి చూసి మాట్లాడాలి. తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్స్ అభివృద్ధి చేశాం.

# రెండేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..2027 నాటికి భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ అభివృద్ధి వేగంగా సాగుతోందని ఆయన తెలిపారు. గత పదేళ్లలో అభివృద్ధి శాతం 60కి చేరిందన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 45 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లు, రహదారులు నిర్మించామని చెప్పారు.అటల్ బిహారీ వాజ్‌పేయీ పాలనలో భారత్ 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండగా, నరేంద్ర మోదీ నేతృత్వంలో అది నాలుగో స్థానానికి చేరిందని, తదుపరి లక్ష్యం మూడవ స్థానమని వెల్లడించారు. 2047 నాటికి భారత్‌ను పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారని, అందుకోసం కేంద్రం కృషి చేస్తున్నదని తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ అంచనాల ప్రకారం.. ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్‌కు ముందు ఉన్నాయని పేర్కొన్నారు. ఇదే గతి కొనసాగితే, మరో మూడేళ్లలో భారత్ జర్మనీని అధిగమించి మూడవ స్థానానికి చేరుతుందన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాలను పెంచడం, వ్యాపార ప్రక్రియలను సులభతరం చేయడం, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.అంతేకాక.. ఉత్తరాఖండ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పించామన్నారు. రాబోయే రోజుల్లో దేశం నలుమూలల నుంచి కాదు, ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు ఉత్తరాఖండ్‌కి రావాలని, తాము అవసరమైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఎన్డీఏ పాలనలో భారత్ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ.. వేగంగా ముందుకు వెళ్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.2027 నాటికి దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. 2014లో భాజపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. పదేళ్లలో దేశాభివృద్ధిలో 60శాతం పెరుగుదల చోటుచేసుకుందని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా 45వేల కిలో మీటర్ల రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించామని అమిత్ షా అన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ దేశాన్ని 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చితే.. మోదీ దానిని నాలుగో స్థానానికి తీసుకువచ్చారన్నారు. త్వరలో భారత్‌ను ప్రపంచంలోనే మూడో ఆర్థిక శక్తిగా మార్చేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతానని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారని.. దానికోసం తామందరం పని చేస్తున్నామని అన్నారు. దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్‌కు రానున్న రోజుల్లో ప్రపంచం నలుమూలల నుంచి అనేక మంది పర్యాటకులు వచ్చేలా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు.దేశ ఆర్థిక వృద్ధిని తెలియజేసే ఐఎంఎఫ్ అంచనాలను ఉటంకిస్తూ..అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే ప్రపంచ ఆర్థిక ర్యాంకింగ్స్‌లో మనకంటే ముందు ఉన్నాయని అమిత్ షా అన్నారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని దాటుకొని.. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని పేర్కొన్నారు. ఇందుకోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచంలోని వివిధ కంపెనీలను ఆహ్వానించడం మొదలైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# అక్రమ అరెస్టుల ఉసురు చంద్రబాబుకు తగులుతుంది

వైఎస్సార్‌సీపీ లోక్‌సభా పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అక్రమ అరెస్టుకు తెగబడింది. ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టుపై వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.. చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పుడు కేసు సృష్టించి పరాకాష్టకు తీసుకెళ్తున్నారు.చంద్రబాబు సృష్టించిన కట్టు కథ, తప్పుడు కేసు.ఈ కేసులో మా పార్టీ సీనియర్ లీడర్ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారు.లిక్కర్ స్కామ్ అంటే చంద్రబాబు హయాంలో జరిగింది.ఏడాదికి 1300 కోట్లు ప్రివిలేజ్ ఫీజు రద్దు చేశాడు.40 వేలకు పైగా బెల్టు షాపులు పెట్టారు.4,5 డిస్టిలరీలకు భారీగా ఆర్డర్లు ఇచ్చారు.తన హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్‌లో చంద్రబాబు బెయిల్‌పై బయట ఉన్నాడు. ఈసారి మరింత బరి తెగించి స్కామ్ చేస్తున్నారు. సినిమా రచయిత రాసినట్టు ఇష్టానుసారం దీనిలో పాత్రలు సృష్టిస్తున్నారు.ఈ మద్యం కేసులో ఒక్క ఆధారం కూడా లేదు.ఆధారాలు ఇంకా సంపాదిస్తాం అంటారు.ప్రయివేటు మద్యం షాపులు ప్రభుత్వంలోకి మారిస్తే స్కామ్ ఎలా అవుతుంది..?మధ్య నియంత్రణలో భాగంగా ప్రభుత్వం ఆధీనంలోకి షాపులు తెచ్చాం. చంద్రబాబు పాలన కంటే మా హయాంలో మద్యం వినియోగం తగ్గింది.రూ.50 వేల కోట్లు అని మొదట అన్నారు. ఇప్పుడు రూ.3 వేల కోట్లు అంటున్నారు.రూ3 వేల కోట్లను 30 రకాలుగా చెప్తున్నారు.డబ్బు ఎక్కడుంది అంటే..మాత్రం ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదు.టివి సీరియల్లా సాగదీస్తున్నారు.ఏమి ఆధారాలు లేక...ఇప్పుడు సాక్ష్యాలు లేకుండా చేశారని అంటున్నారు.ప్రజల నుండి వచ్చే ప్రశ్నలు తప్పించుకోవడానికి ఈవిధంగా చేస్తున్నాడు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అన్ని ఆధారాలతో అరెస్ట్ అయ్యాడు. ప్రభుత్వం నిధులు దారిమళ్లించిన ఆధారాలు ఉన్నాయి.కేంద్ర ఏజెన్సీ విచారణలో స్కిల్ స్కామ్ వెలికి తీసింది.ఇక్కడ లిక్కర్ కేసులో ఒక్క ఆధారం లేదుఅన్యాయంగా అందరిని అరెస్ట్ చేస్తున్నారు. అక్రమంగా అరెస్ట్ చేసిన అందరి ఉసురు చంద్రబాబు కుటుంబానికి కొడుతుంది.ఎన్ని కేసులు పెట్టిన ఎదుర్కొంటాం.పోరాడుతాం. కేసులో ఏమి లేదు..పునాది లేదని..ఈరోజు తేలిపోయిందని' ధ్వజమెత్తారు.ప్రచురించాయని పేర్కొంటూ వాల్‌స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు భారత పైలట్ల సమాఖ్య (ఎఫ్ఐపీ) లీగల్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో పౌర విమానయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎయిరిండియా విమాన ప్రమాదంపై తప్పుడు కథనాలు, ఊహాగానాలు ప్రచారం చేయొద్దని పాశ్చాత్య మీడియా వర్గాలను కోరారు. తనకు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తుపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎయిరిండియా ప్రమాదంపై తుది నివేదిక వచ్చే వరకు ప్రభుత్వం వేచి ఉంటుందని పేర్కొన్నారు.

అఖండ భూమి

సోమవారం 21-07-2025

## అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏ ఐ కె ఎమ్ ఎస్)

# కామారెడ్డి జిల్లా నూతన ఏఐకేఎంఎస్ కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని అఖిల భారత రైతు కూలీ ఏఐకేఎంఎస్ సంఘం జిల్లా నాయకులు నరసయ్య అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు దేశెట్టి సాయి రెడ్డి , మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగం పట్ల చిన్న చూపు చూస్తుందని రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఎమ్మెస్పీ మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో అమలు చేయాలని నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని విరమించుకోవాలని సాయి రెడ్డి అన్నారు. రైతాంగ ఉద్యమ ఫలితంగా ఎన్నికల దృష్టిలో పెట్టుకొని రైతాంగానికి లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చిన హామీని మోదీ ఈరోజు వరకు నెరవేర్చలేదు అని ఆరోపించారు. మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 14 నెలలపాటు రైతాంగం పోరాటం చేశారు. ఈ పోరాటంలో సుమారు 800 వందల మంది రైతులు తమ ప్రాణాల అర్పించినారు అని అన్నారు. ఆపరేషన్ కగారు పేరా మావోయిస్టులను అమాయక గిరిజన ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్ల పేరా వందలాది మందిని చంపుతున్నారు అని ఆరోపించారు. ఆదివాసులను అడవుల నుండి బలవంతంగా వెళ్లగొట్టడం అడవుల్లో ఉన్న 89 రకాల ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు ఆదాని అంబానీలకు అంట కట్టడానికి నరేంద్ర మోడీ,అమీషా ఖనిజ సంపదను అప్పజెప్పాలని చూస్తున్నారు. కావున నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉన్నదని సాయి రెడ్డి అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ కామారెడ్డి జిల్లా కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సూర నరసయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే నయీముద్దీన్, సహాయ కార్యదర్శి, పి. కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న అలీ , కోశాధికారి సిహెచ్. సుజాత, కార్యవర్గ సభ్యులుగా ఏడుగురిని ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీని రాష్ట్ర నాయకులు సాయి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.

# బ్రాహ్మణ మహిళను ఇస్లాంలోకి తెస్తే రూ.16 లక్షలు

సిక్కు, క్షత్రియులైతే 12 లక్షలు, ఓబీసీ అయితే 10లక్షలు..

యూపీలో బయటపడ్డ అక్రమ మతమార్పిళ్ల రాకెట్...

ఛంగూర్ బాబా, అతని అనుచరుల అరెస్టు..

ఆరెస్సెస్ సీనియర్ కార్యకర్తనని చెప్పుకొన్న ఛంగూర్ బాబా..

**రంగారెడ్డి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** పేదలు, నిస్సహాయులు, వెనుకబడిన వర్గాలకు చెందిన వారు, వితంతవులు, కష్టాల్లో ఉన్న వారు. మరీ ముఖ్యంగా హిందూ మహిళలు, మైనర్ బాలికలే లక్ష్యం.. ప్రేమ పేరుతోనో, మరో మార్గంలోనో వారికి దగ్గరవ్వడం.. భయపెట్టో, బెదిరించో, బ్రెయిన్ వాష్ చేశో.. ఏదో ఒక మార్గంలో వారిని ఇస్లాంలోకి మారేలా చేయడం.. ఇదీ అక్రమ మతమార్పిళ్ల వ్యవహారంలో అరెస్టయిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఛంగూర్ బాబా అలియాస్ జమాలుద్దీన్ అలియాస్ పీర్ బాబా చీకటి దందా. బ్రాహ్మణ మహిళని మతం మారిస్తే ఇంత ? వితంతువు అయితే ఇంత ? అని రేటు పెట్టి తన అనుచరులకు పెద్ద మొత్తంలో డబ్బు ఎరవేసి ఛంగూర్ బాబా వారితో మతమార్పిళ్లు చేయించేవాడు. ఒకప్పుడు సైకిల్‌పై తిరుగుతూ తాయత్తులు అమ్ముకున్న ఛంగూర్ బాబా ఈ అక్రమ మత మార్పిళ్ల దందాతో కోట్లకు పడగలెత్తాడు.



అంతేనా, తన దందా గుట్టు బయటపడకూడదని ఆరెస్సెస్ పేరును వాడేశాడు. అధికారులు, రాజకీయ నాయకులు, ప్రముఖులను కలిసినప్పుడు తానో ఆరెస్సెస్ సీనియర్ కార్యకర్తనని, నాగ్‌పూర్ కేంద్రంగా ఉన్న భారత్ ప్రతికార్ సేవా సంఘ్ అవధ్ విభాగం ప్రధాన కార్యదర్శినని చెప్పుకొనేవాడు. తన లెటర్‌హెడ్‌లపై ప్రధాని మోదీ ఫొటో కూడా ముద్రించాడు. కాగా, యూపీలోని బలరాంపూర్ జిల్లాలో అక్రమ మతమార్పిళ్ల రాకెట్‌ను ఛేదించిన ఆ రాష్ట్ర యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు ఛంగూర్ బాబా, అతని అనుచరులను జూలై 6న అరెస్టు చేశారు. మతమార్పిళ్ల కోసం తన అనుచరులకు ఛంగూర్ భారీగా నజరానాలు ఇచ్చినట్టు పోలీసులు విచారణలో గుర్తించారు. బ్రాహ్మణ మహిళలను ఇస్లాం మతంలోకి మారిస్తే రూ.16 లక్షలు, సిక్కు, క్షత్రియ మహిళలను మారిస్తే రూ.12లక్షలు, ఓబీసీ మహిళలను ఇస్లాంలోకి మారిస్తే రూ.10లక్షలు చొప్పున నజరానాలు ఇచ్చేవాడు. ఈ వ్యవహారంపై ఈడీ కూడా దృష్టి సారించింది. ఛంగూర్‌కు ఇంత డబ్బు ఎలా వచ్చిందని ఆరా తీయగా ఇస్లామిక్ దేశాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బు ఛంగూర్ అతని అనుచరులకు అందినట్టు కనుగొన్నారు. 40 బ్యాంకు ఖాతాల ద్వారా రూ.106 కోట్లు అక్రమంగా సంపాదించినట్టు గుర్తించారు. ఒకప్పుడు రెహ్రా మాఫీ అనే గ్రామ సర్పంచ్‌గా పని చేసిన ఛంగూర్.. ఆ గ్రామ శివారులోని దర్గా పక్కన నిబంధనలకు విరుద్ధంగా 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ భవంతిని కట్టాడు. అధికారులు దాన్ని కూల్చివేశారు. ఇక, విదేశాల నుంచి అందిన సొమ్ముతో ఛంగూర్ ఉగ్రవాద శిక్షణ కేంద్రాన్ని కూడా నడిపినట్టు పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొనడం గమనార్హం.

# తెలంగాణ రాష్ట్రంలోని హోమ్ గార్డ్ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రతి నెల ఒకటి రెండు తేదీలల్లో అధికారులతో సమానంగా వేతనాలు ఇవ్వాలి

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**బెల్లంపల్లి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ఎంసిపిఐ(యూ) పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...హోంగార్డ్స్ అనేది భారతదేశంలో మొదటి డిసెంబర్ 1946లో,పురుడు పోసుకుంది స్వచ్ఛంద, దళం,పౌర అల్లర్లు మత అల్లర్లను నియంత్రించడంలో పోలీసులకు సహాయం చేయడానికి,తదనంతరం స్వచ్ఛంద పౌర దళం అనే భావనను అనేక రాష్ట్రాలు స్వీకరించాయి 1962లో చైనా దురాక్రమణ నేపథ్యంలో కేంద్రం రాష్ట్రలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు సలహా ఇచ్చింది మరి ఇప్పుడు వాళ్ల స్థితిగతులు తారుమారు హోంగార్డుల కన్నీళ్లు తుడిచే నాధుడు అడుగడుగునా ఆంక్షలు ప్రశ్నిస్తే క్రమశిక్షణ చర్యలు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేలమంది హోమ్ గార్డులు ప్రజల కోసం అహర్నిశలు సేవ లందిస్తున్నారు వానకు తడిచి ఎండకు ఎండి ప్రజాప్రతినిధుల రాజకీయ సభలు, సమావేశాలు ఎక్కడ పెట్టిన బందో భస్తు సమర్థంగా నిర్వహిస్తారు.ప్రజల కోసం శాంతి భద్రతల కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించారన్నారు.లేదు వీరి సంక్షేమం గురించి ఏమాత్రంపట్టింపు లేదు.అటు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి భద్రత కల్పించడం లేదు 25 మార్చి ఢిల్లీ అఖిలభారత హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం కొనసాగింది.బ్రిటిష్ కాలంలో ఏర్పడిన ఈ సంస్థ ఇంకా స్వస్థత సేవగా కొనసాగుతూ శ్రమ దోపిడీకి గురవుతుంది భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన హోంగార్డులను మాత్రం ఎలాంటి స్వాతంత్రం లేక కాకి బట్టల నడుమ నలిగి పోతున్నారన్నారు.వీరికి కారకులు అనేకమంది అనేక కారణాలు ఎవరికి తోచిన విధంగా వారు ఆదేశాలు ఇస్తారు ఆపద వస్తే ఆదుకునే నాధుడు కరువయ్యారు ప్రభుత్వాలు మరి నాకు బ్రతుకులు మారుతాయి అన్న ఆశతో అని రాజకీయ పార్టీ జెండాలను హక్కును చేర్చుకుంటున్నారు అవసరం తీరాక అందరూ దూరం కొడుతున్నారు. 2016 నుండి హోంగార్డ్ కుటుంబాలకు కారుణ్య నియామకాలు లేక వారి పిల్లలు వారి కుటుంబాలు చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కుని కోల్పోయి భిక్షాటన చేసే పరిస్థితుల్లో ఉన్నారన్నారు.ఎన్నో మార్లు విజ్ఞప్తులు చేసిన సాక్షాత్తు ఆనాడు ముఖ్యమంత్రి ప్రతిపక్ష హోదాలో అండగా నిలబడి ఈనాడు కనీసం హోంగార్ల గురించి పలకరింపు కరువైంది.ఈ శాఖకు అధిపతి లేక సమస్యలు ఎవరు పట్టించుకోవడం లేదు ఉమ్మడి జిల్లాల నుండి నూతల జిల్లాలు ఏర్పడిన నాటీనుండి నేటి వరకు దాదాపు 100 కిలోమీటర్లు ప్రయాణం చేసి ఉద్యోగం చేస్తున్నారన్నారు.వారి పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుంది,వారి తల్లిదండ్రులకు పోసిన భారం అవుతుంది,కానిస్టేబుల్ వలె వీరికి టీఏ లు,హెచ్ఆర్ఏ లాంటి అలావెన్స్ లు ఏవి ఉండవు,ఆఖరికి ప్రజలను కాపాడడం కోసం దొంగలను పట్టుకోవడం కోసం పరిగెడితే ఆ సమయంలో ప్రమాదం జరిగితే ఎవరు పట్టించుకోరు. ముఖ్యమంత్రి డిసెంబర్ 6 తారీకు ప్రకటించిన హెల్త్ కార్డు ఇప్పటివరకు మోక్షం లేదన్నారు.ఇప్పటికైనా



ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా హోమ్ గార్డ్ ల సమస్యలను తీరుస్తామని బహిరంగగా ఒక లేఖలో రాయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

### హోంగార్ల యొక్క డిమాండ్స్

1,హోంగార్డులకు హెల్త్ కార్డుల అందజేయాలి.

2,అంగన్వాడి తరహాలో హోంగార్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి.

3,కారుణ్య నియామకాలు అమలు చేయాలి.4,కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో సీనియార్టీ ప్రతిపాదికన ఎక్స్ సర్వీస్ మెన్ కు ఇస్తున్న సడలింపులు హోంగార్లకు ఇవ్వాలి.5,ప్రతినెల పోలీసులతోపాటు ఒకటవ తారీఖు వేతనాలు అందజేయాలి.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యూ)పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థుల కోట పెంపు పై దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ పట్టణంలోని ఈరోజు ఆదివారం నాడు విలేకరుల సమావేశం చేపట్టిన దళిత నాయకులు అంబెడ్కర్ ఓవర్సీస్ విద్యనిధి పథకం కింద విద్యార్థుల కోట పెంపు పై జిల్లా దళిత ఐక్య సంఘటన అధ్యక్షుడు సావెల్ గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు.పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రతి ఏడాది కేవలం 210 మంది విద్యార్థులకు 20 లక్షల సహాయం అందించగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది 500 మంది విద్యార్థులకు ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని ఈ నిర్ణయంతో విదేశాల్లో ఉన్నత విద్యా అభ్యసించాలనుకునే ఎస్సీ విద్యార్థులకు మరింత అవకాశాలు వస్తాయని, కానీ పెరిగిన ఖర్చుల దృశ్య ఆర్థిక సహాయాన్ని మరింత పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దళితులను కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకున్నది తప్ప దళిత సమాజానికి ఎదగడానికి కృషి చెయ్యలేదని కేవలం తమ అనుకూల వారికి దళిత బంధు ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీల తోడ్పాటు కొరకు హై పవర్ కమిటీ ఉండేది అని దానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చైర్మన్ గా ఉండేవారని కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటినుండి హై పవర్ కమిటీ లేకుండా చేశారని గుర్తు చేశారు.కేవలం తమ అనుచర వర్గానికి పదవులు కట్టబెట్టారని ఆరోపించారు.అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్నీ పూర్తిగా నిర్వీనం చేశారని బాధితులకు సకాలంలో ఆర్థిక సహాయం చెయ్యలేదని దానికి ఉదాహరణ బాల్కొండ నియోజకవర్గంలో సుమారు 2 కోట్ల రూపాయల బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం ఇవ్వలేదని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలాగా ఈ కాంగ్రెస్ సర్కార్ చేయ్యదని సూచించారు.దళిత జాతి అభివృద్ధికి కృషి చెయ్యాలని,డ్రాఫ్టింగ్ కమిటీ చేసి అర్హులైన వారితో కమిటీ ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల దళిత నాయకులు బట్టు అనిల్,మేకల శ్రీనివాస్,సునీల్,సురేష్ నాగేష్ డి ఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి, పోచమ్మ ఆలయాల్లో పూజలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా బీబీపేటలో గల శ్రీ మల్లికార్జున స్వామి , పోచమ్మ తల్లి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళలు ఉదయం నుండి, స్వామివారికి , అమ్మ వారికి పూజలు నిర్వహించారు. లలిత సహస్ర పారాయణాలు, పాటలు, చిన్న చిన్న ఆటలు, అమ్మవారికి ఒడిబియాలు సమర్పించారు. అక్కడే ఆషాడ మాస వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో వసంత (28) కు ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సింగరాయపల్లి గ్రామానికి చెందిన మిరుదొడ్డి శ్రీనివాస్ సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయాలని ఉద్దేశంతో రక్తదాన కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని,మూడు సంవత్సరాల నుండి తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి నాలుగు వేల యూనిట్లను అందజేసి చిన్నారుల ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు.రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి తోటి వారి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంకం బాలకిషన్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ దంపతులు





**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాసరావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ సంప్రదాయం ప్రకారం

# బోనం ఎత్తిన కలెక్టర్ దంపతులు









**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** బోనం ఎత్తిన కలెక్టర్ దంపతులు బోనాల పండుగ, భక్తి, సాంప్రదాయం, మరియు వినోదంతో కూడుకున్న ఒక గొప్ప పండుగ. కలెక్టర్ గ్రామీణ వాతావరణంలో నివసించే కుటుంబాల్లో బంధాలను, అను బంధాలను పెంపొందించే వారిధి బోనాలు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నల్ల పోచమ్మ అమ్మ వారికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని తారక రామ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అయన సతీమణి శ్రీజ అమ్మ వారికి బోనం తీసుకు వచ్చి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల విశిష్టతను గురించి కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు పండుగను ఆషాడ మాసంలో జరుపుకుంటారు, ఇది సాధారణంగా జూలై లేదా ఆగస్టు నెలలో వస్తుందని. ఈ పండుగలో, స్త్రీలు అమ్మవారికి నైవేద్యంగా బోనం (అన్నం) సమర్పిస్తారని చెప్పారు. అమ్మవారికి నైవేద్యంగా సమర్పించే బోనం (అన్నం), పాలు, బెల్లం, నూనె మరియు ఇతర పదార్థాలతో తయారు చేస్తారని చెప్పారు. నగరంలో ఆషాడమాసంలో జరిగే బోనాలు గ్రామాల్లో శ్రావణమాసంలో జరుగుతాయి. గ్రామాల్లో కులవృత్తుల సంప్రదాయం ప్రకారం బోనాల వేడుకలను భారీ ఎత్తున నిర్వహిస్తారు. పండుగ మొదటి మరియు చివరి రోజులలో ఎల్లమ్మదేవికి ప్రత్యేక పూజలు చేస్తారన్నారు.

## వసతి గృహ సంక్షేమ అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి... కలెక్టర్











**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఉన్నతమైన విద్యా ప్రమాణాలే లక్ష్యం కుల్చారం బీసీ సంక్షేమ శాఖ వసతిగృహ నిర్వహణ తీరు ఇతర వసతి గృహాలకు ఆదర్శం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వసతి గృహ సంక్షేమ అధికారులు అప్రమత్తంగా ఉండి విద్యార్థుల ఉన్నత విద్యా ప్రమాణాలే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం కుల్చారం మండలం బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, స్టోర్ రూమ్, మెనూ, వసతి గృహంలో మరుగుదొడ్ల పరిశీలించారు.వసతి గృహ నిర్వాహన తీరు ను పర్యవేక్షించిన అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహాలలో విద్యార్థుల నమోదు సంఖ్య పెంచాలని, కొత్తగా చేరిన విద్యార్థులతో ఐకమత్యంగా మెలుగుతూ వారిని వసతి గృహనికి అలవాటయ్యే వరకు అధికారులు పర్యవేక్షించాలని ,కొత్తగా చేరిన విద్యార్థుల పై దృష్టి పెట్టి విద్యార్థులతో కలిసి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య తో పాటు క్రీడలపై ఆసక్తిని కల్పిస్తూ కొత్తగా చేరిన విద్యార్థుల పట్ల దృష్టి పెట్టాలన్నారు.ఆరోగ్యంతో పాటు పరిశుభ్రత నిర్వహణ నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటూ వసతి గృహాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతినెల వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా శానిటేషన్ చేపట్టి చెత్తను తొలగిస్తూ అహ్లాద కరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయా లన్నారు. కొత్త మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులతో సమీక్షించాలన్నారు. కలెక్టర్ వెంట బీసీ వసతి గృహ వార్డెన్ ఉమ, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మమ్ముల చాల్లంగా కాపాడు తల్లి



**బెల్లంపల్లి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ ఆలయంలో ఆదివారం ఆషాడ మాసం చివరి వారం కావడంతో పలు వార్డ్ లలోని భక్తులు ఉదయం నుండే పోషమ్మ అలయానికి పోటెత్తారూ.భక్తులు బోనాలు,నైవేద్యలు బెల్లం శాఖలు,కోళ్ళు,మేకలతో జామిడికాల మొతల్ల,డప్పు సప్పుల్లాతో ఊరేగిపుగా వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే భక్తులు వంటవార్పులతో భక్తులు బాలురు తీరారు.పోచమ్మ తల్లిని చల్లగా చూడమ్మా అంటూ మేకలను కోళ్లను బలిచ్చి వారి వారి మొక్కులను తీర్చుకున్నారు...

## ఆధ్యాత్మికతతోపాటు పరిసరాల పరిశుభ్రత





**బాల్కొండ నియోజకవర్గం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలో యోగమిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఆలయాల శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆరు గంటల నుంచి జంబిగద్దె, నందీశ్వర ఆలయం, హరిజనవాడ హనుమాన్ ఆలయం పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా యోగగురువు అనంత్ రావు, యోగ నిర్వాహకుడు పురస్తు లింబాద్రి మాట్లాడుతూ %-% "గత సంవత్సరం నుండి యోగమిత్ర మండలిగా ఏర్పడి యోగ కార్యక్రమాలను ప్రారంభించాం. ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా సాధించేందుకు యోగం దోహదపడుతుంది. ప్రతి వారం గిరిప్రదక్షిణ చేస్తూ ఆలయాల పరిసరాలు మురికి వల్ల కంటికి తక్కువగా కనిపించడంతో, ఆదివారం ఆలయాల శుభ్రత కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నందీశ్వర ఆలయం, జంబిగద్దె, హరిజనవాడ హనుమాన్ ఆలయాలను శుభ్రపరిచినట్లు తెలిపారు. పట్టణంలో కార్యక్రమం పూర్తైన తర్వాత, గ్రామాల్లోని ఆలయాలను అక్కడి యువత సహకారంతో శుభ్రం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగమిత్ర మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాల పోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్...

"ప్రజల శ్రేయస్సు, రైతుల సంక్షేమమే నా ఆకాంక్ష" ‌। ఎమ్మెల్యే మదన్ మోహన్..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పట్టణ కేంద్రం,లో ఆదివారం ఘనంగా నిర్వహించబడిన శ్ ముత్యాలమ్మ, పోచమ్మ బోనాల వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, భక్తులు, భజన బృందాలు, డీజే లతో ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ:** "లిశ్రీ పోచమ్మ తల్లి దేవి కృప ఎల్లారెడ్డి ప్రజలందరిపైనా ఉండాలి. ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకున్నారు. రైతులకు మంచి పంటలు పండాలి, మార్కెట్‌లో సరైన ధరలు లభించాలి %-% ఇదే నా ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వందలాది మంది కాలనీ వాసులు, మహిళలు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జాతర ముగిసింది.

## కల్తీకల్లు పేరిట ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలి

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కల్తీకల్లు విక్రయిస్తున్నారని గౌడ కులస్తులపై ఎక్సైజ్ అధికారులు చేస్తున్న దాడులను ఆపాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మద్యం మాఫియా కు తలొగ్గి కులవృత్తిని నిర్వీర్యం చేయవద్దన్నారు. కల్తీ జరిగితే చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలవడానికి మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఐదు ఎకరాల స్థలం,డ్రిప్ సౌకర్యం కల్పించి ఈత చెట్లను పెంచే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్ , బొంబోతుల సురేష్ గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్,బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హలో లంబాడా! చలో గాంధారి!!

మన హక్కుల కోసం మనం పోరాడుదాం

లంబాడి హక్కుల పోరాట సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 27 నా గాంధారి గిరిజన గర్జన సభను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి యూత్ రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ మోతిలాల్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమైన ఎజెండా అంశాలు గోర్ ధర్మ సమాజ్ పరిరక్షణ, రాజ్యాంగంలో 8 షెడ్యూల్లో గోర్ బోలి భాషను చేర్చాలి, పోడు భూములు , అసైన్ ల్యాండ్ సమస్యలను పరిష్కరించాలని, గిరిజనులకు వచ్చే సబ్సిడీ పైన తదితర వివిధ అంశాలపై గాంధారిలో భారీ గిరిజన గర్జన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న లంబాడ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి బద్రి నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవి నాయక్, గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, టౌన్ అధ్యక్షులు మోహన్ నాయక్, విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రకాష్ నాయక్, కామారెడ్డి రూరల్ అధ్యక్షులు గోపి నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన సీతానగరం ఏగులమ్మ అమ్మవారు





**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం సీతానగరం వెలసిన శ్రీ ఏగులమ్మ అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన సీతానగరం గ్రామదేవత ఏగులమ్మ అమ్మ వారు ఆదివారం శాకంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్లుతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులను కూడా కూరగాయలతో అలంకరించారు. అనంతరం గ్రామంలో మహిళలందరూ అమ్మవారికి సమర్పించేందుకు ఊరేగింపుగా బయలుదేరి ఏగులమ్మ అమ్మవారికి సారె, చీర, నైవేద్యాలు సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.పాల్గొని ఈ కార్యక్రమంలో సీతానగరం ఏ గులమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో వైసీపిని గెలిపిస్తే మళ్ళీ అధోగతి పురోగతి ఉండదు కాకర్ల



**ఉదయగిరి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపిస్తే మళ్లీ అధోగతి పాలవుతారని పురోగతి ఉండదని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని ఉదయగిరి మేజర్ పంచాయతీలోసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మండలం, మరియు గ్రామ నాయకుల నాయకత్వంలో, క్లస్టర్, యూనిట్, ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారథ్యంలో, ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఇంటింటికి తిరిగి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామం మరియు వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తన అనుభవ రాహిత్యంతో సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో ఉన్న వాలంటరీ వ్యవస్థను రద్దు చేసినప్పటికీ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సచివాలయం మరియు పంచాయతీ సిబ్బందితో సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందిస్తున్నారని తెలిపారు. ప్రతి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం 36 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుచేస్తుందన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం ద్వారా తల్లులు ఖాతాలకు నేరుగా 13 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం లాగా ఒక్క విద్యార్థికి కాకుండా ఇంట్లో ఎంతమంది చదువుతుంటే అంతమందికి 13,000 అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని తెలిపారు. నియోజకవర్గంలో 32,749 మంది విద్యార్థులకు తల్లికి వందనం వర్తించిందని తెలిపారు. వీరు కాకుండా ఒకటవ తరగతి పదవ తరగతి చదివిన విద్యార్థులకు, వర్తించాల్సి ఉందన్నారు. వీరందరి తల్లుల ఖాతాలకు నేరుగా 13,000 వంతన జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా ద్వారా 39,464 మందికి ప్రతినెల ఒకటో తేదీన వాలంటీర్ వ్యవస్థ లేకుండానే పింఛన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. దీనికిగాను నియోజకవర్గంలో ప్రతినెల ప్రభుత్వం ద్వారా 17 కోట్ల 64 లక్షల రూపాయలు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు అందజేయడం జరుగుతుందన్నారు. దీపం కనెక్షన్ ద్వారా నియోజకవర్గంలోని 42,383 మంది ఆడపడుచులకు ఏడాదిలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఇవి కాకుండా ఈ నెల నుండి రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ పేరుతో మూడు విడతలుగా ఏడాదికి 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడత 6000 రెండో విడత 6000 మూడో విడత 8000 రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి అక్క చెల్లెమ్మల కోసం జిల్లావ్యాప్తంగా తిరిగేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి మీరందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, నాయకులు ఎస్ కే రియాజ్, షాఫ్రుద్దీన్, బొజ్జ నర్సింహులు, నల్లి పోగు రాజా, నల్లిపోగు నరసింహులు, మట్ల రామలక్ష్మణులు, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి, తదితరులు ఉన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: జి జి హెచ్ సూపరిండెంట్ ఆత్మరాం






వైద్యులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన వైనం

**అనంతపురం ఏబీ నెట్వర్క్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం పట్టణములో ఆదివారం మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్లక్ష్యపు వ్యవహారంతో రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విధులలో తీవ్ర అలసత్వం వహిస్తున్న వైద్య సిబ్బందిపై మండిపడ్డారు. పీజీ వైద్య విద్యార్థులపై ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సూచనలు పాటించారా అంటూ వారిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. రోగులకు సేవ చేసేందుకు తాము వచ్చినామని ఇంగిత జ్ఞానాన్ని మరిచిపోయి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా క్యాజువాలిటీ ఎఎంసి మార్చురీ వార్డ్ ఈసీజీ వార్డ్ సఖి సెంటర్ గైనిక్ వార్డులను ఆయన నిశితంగా పరిశీలించారు. సెక్యూరిటీ సిబ్బందిపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిధిలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ విధులు నిర్వహించేవారు అప్రమత్తంగా ఉండాలని అనేకసార్లు సూచించిన తమ ఇష్టానుసారమైన వ్యవహారంతో పద్ధతిని మార్చుకోవడం లేదని మండిపడ్డారు. వైద్య సిబ్బంది ఫోన్ లో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవహారాన్ని గమనించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం తానే స్వయంగా స్ట్రెచ్చర్ ను కొంచెం దూరం వరకు ఆయన దానిని తీసుకెళ్లారు. ఇలాంటి నిర్లక్ష్యపు వైఖరి వల్లే రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని కనీస జ్ఞానం లేకుండా వ్యవహరించడం సబబు కాదని హెచ్చరించారు. వైద్య సిబ్బంది తీరుపై కూడా ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈసీజీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై ప్రస్తుతం అందుబాటులో లేని వారిపై సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు.

## తోట నరసింహానికి, నాకు విమర్శించే హక్కు లేదు



ఆయన నేను పలు పార్టీలు మారాము...

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని వంచనపరుడు అని విమర్శించడం తోట నరసింహానికి తగదని అన్నారు. ఈరోజు ప్రభుత్వం తల్లికి వందనం అందజేసిందని, ఉచిత సిలిండర్లు అందిస్తుందని, ఈ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ ఇస్తున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఇవి కనపడట్లేదా నరసింహం అని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యంగా మీ పక్క గ్రామం గెద్దనాపల్లిలో ఐదుగురికి తల్లికి వందనం, మీ ఇంటి పక్కన ఉన్నవారికి నలుగురికి తల్లికి వందనం వేయడం జరిగింది ఇవి కనపడటం లేదని నరసింహం అని ఆయన అన్నారు. ముఖ్యంగా తోట నరసింహం, నేను ఎవరిని విమర్శించే హక్కు లేదని మేము అన్ని పార్టీలు మారి వచ్చామని అన్నారు. ముఖ్యంగా తోట నరసింహం ఆరోజు పార్లమెంటు సభ్యుడిగా టిడిపి నుండి సీటు ఇచ్చినప్పుడు వంచన పరుడు చంద్రబాబు కనపడలేదా అని అన్నారు. కాంగ్రెస్ లో ఉండి ఆఖరి నిమిషంలో తెలుగుదేశం పార్టీలో చేరి పార్లమెంటు సభ్యుడిగా, తర్వాత మళ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి పెద్దాపురం, తర్వాత జగ్గంపేట నుండి పోటీ చేయడం ఈరోజు ఆయన మాట్లాడే హక్కు లేదని ఎందుచేతనంటే ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా 20 సంవత్సరాలు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ ఉన్న గ్రామానికి రోడ్డు వేయించుకోలేని పరిస్థితి ఆయనదని ఎమ్మెల్యే అన్నారు. నేను పార్టీలు మారాను కానీ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ముందుకు నడిపించాలని ఆయన పార్టీలు మారి నియోజకవర్గానికి ఏం తీసుకొచ్చారు తెలియజేయాలని లేదంటే ముఖాముఖి చర్చకు సిద్ధమా అని జ్యోతుల నెహ్రూ సవాల్ విసిరారు. మా కార్యకర్తలు దోచుకు తింటున్నారని ఆయన పత్రికా సమావేశం అంటున్నారు. మీ కార్యకర్తలు ప్రభుత్వ నిధులతోపాటు మీ సొంత నిధులు కూడా దోచుకున్నారని మీరే చెప్పుకున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సత్తి సదాశివరెడ్డి, కుంచే తాతాజీ, బద్ది సురేష్, పాఠంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డికి 3,500 కోట్ల రూపాయల లిక్కర్ స్కేమ్ లో జైలు తప్పదు... ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా మద్యాన్ని విక్రయించే పాలసీని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన మాజీ ఎంపీ మిధున్ రెడ్డి షిట్ అధికారులు విచారించి అరెస్టు చేయటంతో జగన్ మేము ఏ తప్పు చేయలేదు అంటూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతుంటే గులికింతపూస మాట్లాడినట్టుగా ఉందని నీ నేతృత్వంలోనే ఈ 3,500 కోట్ల రూపాయల స్కేమ్ జరిగిందని ముఖ్యంగా మీ ఎంపీ విజయ సాయి రెడ్డి మీలో మీ వాటాలు తేలక బయటపడ్డారని కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి ఈ స్కామ్ లో ముఖ్య భూమిక వహించగా ఆనాటి ముఖ్యమంత్రి జగన్ కనుసన్న న లోనే జరిగిందని తొందర జగన్ అరెస్టు తప్పదని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2019 నుండి 2024 ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానాసిరకం మద్యం అమ్మి అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని, వికలాంగులుగా, కిడ్నీ బాధితులుగా, లివర్ వ్యాధి బాధితులుగా మిగిలిపోయారని దీనిపై కూడా జగన్ పై విచారణ జరపాలని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ స్కామ్ లో అప్పుడు క్యాబినెట్లో ఈమద్యం పాలసీని ఆమోదించిన వారందరినీ విచారించాలని దీనికి చంద్రబాబుకి, ఏ సంబంధం లేదని సిట్ అధికారులు ఈ స్కామ్ ను విచారించి బాధ్యులందరినీ జైలుకు పంపిస్తారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సత్తి సదాశివరెడ్డి, కుంచే తాతాజీ, పాఠం శెట్టి నాగేశ్వరరావు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారు కు,జనసేన పార్టీ బండారు శ్రీనివాస్ కి ధన్యవాదములు తెలిపిన నాగిరెడ్డి స్వామి.



**ఆలమూరు, జూలై 20(అఖండ భూమి న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా అధిష్టానం కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులకు గాను ఆలమూరు మండలం చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ సభ్యుడిగా బిజెపి పార్టీకి చెందిన నాగిరెడ్డి స్వామిని ప్రతిపాదించిన పార్టీ అధినాయకులకు, తోటి పార్టీ కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే బండారు సత్యనందరావుకి, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన నాగిరెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన బిజెపి నాయకులు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుంకర శ్రీరాములు,వడ్డి దొరయ్య నాయుడు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో కొత్త కండీషన్



**ఉదయగిరి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఇకపై కూలీలకు డబ్బులు రావాలంటే పనిచేసే చోట కూలీలను రెండుసార్లు ఫొటో తీసి ఆన్‌లైన్‌లో పొందుపరచాలి. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ యాప్లో కార్మికుల ఫొటోలను అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఫస్ట్ ఫొటో ఉదయం 9గంటలకు తీసి అప్ లోడ్ చేయాలి. తర్వాతి ఫొటో సాయంత్రం 4గంటలకు తర్వాత తీయాల్సి ఉంటుంది. . ఫీల్డ్ అసిస్టెంట్లు తీసే ఈ ఫొటోలను పంచాయతీ సెక్రెటరీలు నిరంతరం పర్యవేక్షించి ఎంపీడీవోకు నివేదిక ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అంతేకాకుండా మండల స్థాయి అధికారులు ఎన్ని ఫొటోలు సరిగ్గా తీశారు, ఎన్ని తియ్యలేదని అనేవి చెక్ చేయాలి. అన్నీ గ్రామాల నుంచి వచ్చిన వాటిలో 20శాతం వివరాలను జిల్లా అధికారులకు పంపించాలి. జిల్లా ఆఫీసులో ప్రతి ఫొటోను జాగ్రత్తగా స్టోర్ చేయాలని కేంద్రం తెలిపింది.

అఖండ భూమి

సోమవారం 21-07-2025

# ప్రజా సమస్యల పరిష్కారమే ఎమ్మెల్యేగా నా కర్తవ్యంలివేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

**ఇందుకూరుపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఎస్సి,ఎస్టిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించండి. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడమే టిడిపి విధానం. కార్యకర్తల ఆదరాభిమానాలే నా బలం. కొత్త, పాత నాయకుల సమన్వయంతో పార్టీని బలోపేతం చేసుకుందాం. - ఒక లక్ష ఇళ్లకు తిరిగి ఏడాది పాలనలో ప్రభుత్వ పురోగతి వివరించిన పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు. - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకం కావడానికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమాన్ని రూపకల్పన చేశారన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఇందుకూరు పేట మండలంలోని గంగపట్నం, రాముడు పాళెం గ్రామాలను పర్యటించారు. ఇంటిటికెళ్ళారు. ప్రజల యోగ క్షేమాలు విచారిస్తూ ప్రభుత్వ పథకాల అమలు తీరు గురించి ప్రజాభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలు ఓపికగా విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ రాముడు పాళెం గ్రామ ఎస్టీ కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ మరియు అధికారులను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని నిరక్షరాస్యులైన ఎస్సి, ఎస్టీలకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. గతంలో స్థానిక నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి చొరవతో గిరిజనులకు 450 ఆధార్ కార్డులు ఇప్పించిన విషయాన్ని ప్రస్తావిస్తూ స్థానిక నాయకులు, అధికారులు ఆధార్, రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి ఆధార్ ఇప్పించి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి



చేయాలన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమం ద్వారా లక్ష ఇళ్లకు వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించిన కోవూరు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు ఆమె ధన్యవాదాలు తెలియ చేశారు. పార్టీ మరియు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోనికి తీసుకెళ్లడంలో వివిధ హోదాలలో వున్న పార్టీ శ్రేణులది కీలక పాత్ర అని తనకు అండగా నిలుస్తున్న టిడిపి నాయకులు మరియు కార్యకర్తలను ఆమె అభినందించారు. కొత్త పాత నాయకులు పరస్పర సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పేదలకు పక్కా గృహాలు నిర్మించడంలో ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తుందని పాత ఇళ్ల మరమ్మత్తులతో పాటు త్వరలోనే కొత్త ఇళ్ళు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఇప్పటికే 80 శాతం అమలు చేశామన్నారు. గతంలో గంగపుత్రులకు వేట నిషేధ సమయంలో 10 వేలు యిస్తుంటే కూటమి ప్రభుత్వంలో మత్స్యకారులకు 20 వేలు యిచ్చి ఆదుకున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిన పెన్షన్ పెంపు, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలెండర్లు, తల్లి వందనం పథకం పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ, ఆగష్టు 15 న అమలు చేయనున్న మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు అమలు చేసి మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, టిడిపి నాయకులు రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్ రెడ్డి, బండ్ల మల్లికార్జున, ఉదయ్ మరియు స్థానిక గ్రామ నాయకులు పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఇలాంటి కళాశాల మరొకటి లేదు

ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా స్థాపించాను.

150 ఉన్న విద్యార్థుల సంఖ్య 1500 కు పెరిగేలా అందరూ కష్టపడాలి.

సరైన సమయంలో సరైన మంచి నిర్ణయం తీసుకోండి.

ఈ వయసులో మీరు తీసుకునే నిర్ణయం మీ జీవితాన్నే మార్చేస్తుంది.

షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.

**నెల్లూరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు నగరంలోని జెండావీధిలో గల పీఎన్ఎం మహిళా జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్ డే కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కోసం విద్యార్థులు ప్రత్యేక గానం తయారుచేసి, ఆ గానంతో ఆయనకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గతేడాది అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులను మెమెంటో తో సత్కరించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నా సొంత బిడ్డలు పలికినట్టు ఇక్కడి విద్యార్థులు స్వాగతం పలికారు అని అన్నారు. మన జీవితకాలంలో మరపురానిది బాల్యమేనని, ఇక్కడ కల్మషం లేని స్నేహం దొరుకుతుందని అన్నారు. ఈ వయసులో మీరు సుకునే చిన్న నిర్ణయం మీ జీవితాన్నే మార్చేస్తుందని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మీ జీవితంలో మీ తల్లిదండ్రులు గురువులే మీకు హీరోలని అన్నారు. ఆడబిడ్డలకు ఉన్నత చదువులు అందించాలన్న ఆలోచనతో కాలేజీని స్థాపించామని మంచి ఫలితాలు సాధించి 150 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 1500 కు పెరిగే విధంగా కష్టపడాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి కాలేజీ మరొకటి లేదని దీనిని ప్రభుత్వం డిజైన్ చేయలేదని ఆడబిడ్డల భవిష్యత్తు కోసం ప్రయోగాత్మకంగా తీసుకొని తానే స్వయంగా కాలేజీ ను స్థాపించానని అన్నారు. కార్యక్రమంలో






జాఫర్ షరీఫ్, ఇంతియాజ్, నౌషాద్, జాఫర్, జమీర్, రబ్బానీ, ఆశ్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి సంవత్సర పాలనలోఅన్ని రంగాలను అభివృద్ధి చేస్తున్నాం

రామవరం సుపరిపాలన తొలి అడుగులోజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నె హ్రూ....

**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** కూటమిపాలనలో అన్ని రంగాల్లోనూ రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. ఆదివారం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అమలుపరిచిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో విధ్వంసం పాలైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి వికాసం దిశగా పయనింపచేస్తున్నామన్నారు. పింఛన్ల పెంపు మొదలుకుని తల్లికి వందనం, మెగా డీఎస్సీ, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇలా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చామని త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత



బస్సు అమలుచేయనున్నామని తెలిపారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, ఉప్పలపాటి బుల్లబులు, పాఠంశెట్టి రవి, బోదిరెడ్ల సుబ్బారావు, కుంచే తాతాజీ, మండపాక అప్పన్న దొర, మండపాక వెంకటేశ్వరరావు, అడబాల సూరిబాబు, మండపాక పాపారావు, మండపాక పెద్దకాపు, మండపాక శ్రీ బాబు, గట్టెం జయ బాబు, అడబాల నందీశ్వరరావు, కాపవరపు గంగాధర్, మండపాక పెద్ద, ఒంటిపల్లి బాబ్జి, అడపా దుర్గాప్రసాద్, దాట్ల సుబ్బరాజు, అడ బాల నాగ గణేశ్వరరావు,





కొండేపూడి నాగరాజు అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేడు సంధిపూడిలో శ్రీవేణుగోపాలస్వామివారి శాంతి కళ్యాణం

ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి.



**ఆలమూరు,జూలై20(అఖండ భూమి న్యూస్):** మండలంలోని సంధిపూడిలో వేంచేసియున్న రెండు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీసత్యభామ, రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామివారి ఆలయంలో ఈ రోజు సోమవారం భారీ స్థాయిలో శాంతి కళ్యాణ మహోత్సవం జరగనుంది. దీంతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు అంగర గోపాలాకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల బృందం మంత్రోచ్చారణల మధ్య భక్తుల సహకారంతో లక్ష తులసి పూజను నిర్వహించనున్నారు. అలాగే శాంతి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ తెలియజేసింది. ఈ శాంతి కళ్యాణ మహోత్సవం, లక్షతులసి పూజను కనులారా వీక్షించేందుకు భక్తులకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

## ముద్రగడ ఆరోగ్యం కోసం అభిమానులు ప్రత్యేక పూజలు

**శంకవరం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి గ్రామంలో మాజీ మంత్రి పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని గ్రామంలో సత్తెమ్మ తల్లికి అభిమానులు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి పద్మనాభం తిరిగి ఆయురారోగ్యాలతో క్షేమంగా ఇంటికి రావాలని అభిమానులు పూజలు నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి ముద్రగడ పద్మనాభం ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటూ ఎంతోమందికి సహాయ సహకారాలు అందించిన నాయకుడు ముద్రగడ పద్మనాభం అని పద్మనాభం చేసిన సేవలను అభిమానులు కొనియాడారు. ముద్రగడ పద్మనాభం అనారోగ్యంపై వస్తున్న వదంతులు నమ్మవద్దని ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని అమ్మవారి ఆశీస్సులతో ముద్రగడ పద్మనాభం తిరిగి క్షేమంగా ఇంటికి వస్తారని అమ్మవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిశెట్టి నాని, కొప్పన గంగారావు, ములికి వీరాస్వామి, గిడుతూరి శ్రీరాములు, తటవర్తి అప్పారావు, మాదేపల్లి శ్రీను పోలవరపు భూషణం, చుక్కా రమణ, దారా నూకరాజు,తదితరులు పాల్గొన్నారు.





## ప్రపంచం మెచ్చిన మార్షల్ ఆర్ట్స్ యోధుడు బ్రూస్లీ

కరాటే క్లబ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినర్ "బాకూరు పాండురాజు"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచం మెచ్చిన మార్షల్ ఆర్ట్స్ యోధుడు బ్రూస్ లీ అని కరాటే చీప్ ఇన్స్ట్రక్టర్ ఎగ్జామినేనా బాకూరు పాండురాజు అన్నారు. ఆదివారం పాడేరులో బ్రూస్లీ 52వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పాండురాజు మాట్లాడుతూ 13 సంవత్సరాలకే మార్షల్ ఆర్ట్స్ లో ఆరితేరి ప్రపంచంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. మార్సల్ ఆర్ట్ అంటే మొదటగా గుర్తొచ్చేది బ్రూస్లీ పేరేనని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న బ్లాక్ బెల్ట్ హోల్డర్ లకే మహేశ్వరరావు. కరాటే ఇన్స్ట్రక్టర్ సురేష్, కామేశ్వరరావు, అప్పన్న తదితరులు



## జీవో నెంబర్ 3పై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకండి

పిలుపునిచ్చిన డాక్టర్ "వంపూరు గంగులయ్య "



**కొయ్యూరు(పాడేరు) అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** జీవో నెంబర్ 3, గిరిజన చట్టాలపై గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణకు పాడేరు, అరకు నియోజకవర్గ గిరిజనప్రజలు, ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జనసేన పార్టీ పాడేరు నియోజకవర్గం మరియు అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన పాడేరు ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ సంచాలకులు సదా భార్గవి అధ్యక్షతన వర్క్ షాప్ జరగనుందని ఆయన వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన నష్టాన్ని పూడ్చడం కోసం కూటమి ప్రభుత్వం సాంకేతిక అంశాలను అధిగమిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ వర్క్ షాప్ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల నుంచి ప్రభుత్వం అభిప్రాయాలను సేకరిస్తుందని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పాపాలను సరి చేసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వం ఈ ఆలోచన చేసిందని తెలిపారు. జీవో నెంబర్ 3 అమలు, గిరిజన చట్టాలు రక్షణ కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అనేందుకు ఇదే ప్రత్యక్ష సాక్షం అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి మనమంతా సహకారం అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఈ అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మీ అభిప్రాయాలను మీ వినతి పత్రాలను సంచాలకుల అందజేయాలని తెలిపారు.

# సంక్షేమం, అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయక..



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వర రావు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలం, గిజబ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ %ఱ% కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిలి పాల్గొనడం జరిగింది. టిడిపి శ్రేణులు, గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది. రానున్న రోజుల్లో మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కెన మధుసూదనరావు, మాత్రాపు పురుషోత్తం నాయుడు, మరడన తవిటి నాయుడు, అంబటి రాంబాబు, సింహాచలం, విజయంకుశం, కోట భరత్, ద్వారపురెడ్డి సత్యనారాయణ, రాంబాబు, నారాయణస్వామి మరియు టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి!

సిఐటియు పిలుపు!.

**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు డిసెంబర్ 31, జనవరి 1-4 తేదీలలో విశాఖపట్నంలో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి రమణరావు , వై మన్మధరావు పిలుపునిచ్చారు.. ఆదివారం పార్వతీపురం సుందరయ్య భవనంలో జరిగిన సిఐటియు అనుబంధ రంగాల కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ... దేశంలో కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదని ఈ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కార్పొరేట్లకు మేలు చేసేందుకు కార్మిక వర్గం యొక్క హక్కులను హరించేందుకు ప్రభుత్వాలు పూను కుంటున్నాయని, ఈ విధానాల వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సిఐటియు అగ్ర భాగానికి నిలిచిందని తెలిపారు. దేశంలో వివిధ రంగాల కార్మిక సంఘాలను ఐక్యం చేసి బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించేందుకు సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు దోహదపడతాయని తెలిపారు. ఈ మహాసభలకు ముందుగా రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించినున్నామని అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా మహాసభలు సెప్టెంబరు 13 ,14వ తేదీలలో పాలకొండలో జరుగుతాయని ఈ జిల్లా మహాసభలను కూడా జిల్లాలోని కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ, ఎన్ వై నాయుడు, ఉపాధ్యక్షులు ఆర్ వేణు,శాంతి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం ఉమామహేశ్వరి, జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు...



## శాకాంబరి దేవిగా అల్లూరమ్మ తల్లి

భక్తులకు కొంగు బంగారం

ఉభయకర్తలు రాదె శ్రీనివాస్ లక్ష్మి దంపతుల



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలంలోని అల్లూరు గ్రామంలో కొలువై భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న అల్లూరమ్మ తల్లి ని భక్తులు ఆదివారం వివిధ రకాల కూరగాయలు పండ్లతో అమ్మవారిని శాకాంబరి గా ప్రత్యేకంగా అలంకరించారు అమ్మవారిని చూసేందుకు వెయ్యి కళ్ళు అయినా సరిపోవు అన్న విధంగా శాకాంబరి అమ్మగా భక్తులకు ప్రత్యేక దర్శనాన్ని అందించారు సేవించి తన్మయులైనారు. నాకములను ధరించి మానవాళికి సకల శాకములను ప్రసాదించి, మనోభీష్టాను నెరవేర్చే ముతగా ఆషాడ మాసంలో అమ్మవారిని ఆరాధించటం ఎంతో శ్రేష్ఠమని ఆలయ ప్రధాన అర్చకులు నల్లూరి శివ సుబ్రమణ్యం తెలిపారు ఈ శాకాంబరి పూజా ఫలితంగా మనవాళ్ళ సకల దోషములు తొలిగి పోయి ఆయురారోగ్యములు ఆవైశ్వర్యములు సిద్ధిస్తాయని తెలిపారు శాకాంబరి అమ్మగా అలంకరణ పూజ కార్యక్రమాలు ఉభయకర్తలు దాతలుగా అల్లూరు వైద్యులు రాదె శ్రీనివాస్ లక్ష్మి దంపతుల చేతుల మీదుగా కనుల పండుగ నిర్వహించారు అమ్మ వారికి చీర సారె సమర్పించారు అని తెలియజేశారు

## బామ్సేఫ్ క్యాడర్ సమావేశం విజయవంతం

**జి.మాడుగుల, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** బామ్సేఫ్ క్యాడర్ సమావేశం ఆదివారం జి.మందులలో విజయ వంతం గా ముగిసింది. బామ్సేఫ్ రాష్ట్ర ప్రెసిడెంట్ మేనక పూలే ఆధ్వర్యంలో ఈ సమావేశం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. బామ్సేఫ్ శిక్షణ కార్యదర్శి బాలోజీ నాయక్ తరగతులు ప్రారంభించారు. అంబేద్కర్, పూలే సిద్ధాంతాలు వివరించారు.రాజ్యాంగం విలువలు, అవగాహన పరచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు ఉద్యోగస్తులు, జైభీం ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు సాగేని, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండ - ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



**కోవూరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని 32 మందికి 26 లక్షల 29 వేల 742 రూపాయల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 13 నెలల్లో ఇప్పటికి 13 సార్లు %జవీ=ఖీ% చెక్కులు పంపిణి చేసినట్లు తెలిపారు. అనారోగ్య బారిన పడి ఆర్ధికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 235 మంది అనారోగ్య పీడితులకు 2 కోట్ల 80 లక్షల 90 వేల రూపాయల ఆర్ధిక సహాయం అందచేసి ఆదుకున్న సిఎం చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భముగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని 26 మంది అనారోగ్య పీడితులకు 74 లక్షల రూపాయలు %జవీ=ఖీ% ద్వారా యిప్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరు పేట, విడవలూరు, కొడవలూరు, కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం మండలాలకు చెందిన టిడిపి నాయకులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, ఏటూరి శ్రీహరి రెడ్డి, మురళి,చెంచుకిషోర్, ముంగర గోపాల్, మధు, తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

సోమవారం 21-07-2025

## కొయ్యూరుటిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా" కాకూరు చంద్రరావు"



ప్రధాన కార్యదర్శిగా" తోట దొరబాబు"

**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ కొయ్యూరు మండల అధ్యక్షుడిగా కాకూరు చంద్ర రావు, ప్రధాన కార్యదర్శిగా తోట దొరబాబులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పాడేరు మాజీ ఎమ్మెల్యే దొరబాబు తెలిపారు ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని మండలంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అందే విధంగా చూస్తామని తెలిపారు. పార్టీలో వ్యక్తిగత విభేదాలు వంటివి రాకుండా అందరిని ఒకే తాటిపైకి తీసుకొచ్చి పార్టీ పునర్నిర్మాణానికి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తమపై ఎంతో నమ్మకంతో మండలంలో అత్యంత కీలకమైన మండల పార్టీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి ఎంపిక చేసిన పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ గడ్డి ఈశ్వరికి రాష్ట్ర మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే మండలంలో నాయకత్వం అంత తమకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ పై మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అనిల్



**జూలై 20 (అఖండ భూమి న్యూస్):** జగన్ కి అండగా ఉన్న వారిని ఇబ్బంది పెట్టేందుకు లిక్కర్ స్కామ్ తెర మీదకు తెచ్చారు.. డైవర్ట్ పాలిట్రిక్స్ చేస్తున్నారు 50 వేల కోట్ల స్కామ్ అని మొదట్లో అన్నారు.. ఇప్పుడు 2వేల కోట్ల స్కామ్ జరిగిందని రోజుకో మాట చెబుతున్నారు..– చంద్రబాబు హయాంలో కంటే జగన్ హయాంలోనే ప్రభుత్వానికి 8వేల కోట్ల ఆదాయం వచ్చింది..మద్యం షాప్స్ తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచితే స్కామ్ చేసినట్టా.గత ప్రభుత్వంలో ఒక్క డిస్టలరికి కూడా అనుమతి ఇవ్వలేదు.– 2023 చివర్లో లిక్కర్ స్కామ్ లో చంద్రబాబు మీద కేసు బుక్ అయింది కేసులు ఎలా నమోదు చెయ్యాలో కూడా పోలీసులకు లాయర్లే చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి, అయన అనుచరులు మీద అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారు కేసులు పెట్టి జైలుకి పంపితే మేము ఇంకా బలంగా తయారవుతాం..పెద్దిరెడ్డి కుటుంబం అంటేనే చంద్రబాబుకి భయం... అందుకే మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి శునకానందం పొందుతున్నారు.. ఇది నిలబడే కేసు కాదు పెద్దిరెడ్డి కుటుంబాన్ని అణచివెయ్యాలని మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారుఆధారాలు లేకుండానే ఎంపీ మిథున్ ని అరెస్ట్ చేశారు.. అధికారం శాశ్వతం కాదని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి – %ఞా% లు సైతం ఉద్యోగాలు చెయ్యలేక లూప్ లైన్ లోకి వెళ్తున్నారు.ఇలాంటి కక్ష రాజకీయాలను ఎప్పుడూ చూడలేదు...ఇవాళ అధికారం మీది...రేపు అధికారంలో మేముంటాం భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని మసలుకుంటే మంచిది... లేదంటే మీ మీద కూడా కేసులు ఉంటాయ్

## పార్టీ పెద్దలను కలిసి ధన్యవాదాలు తెలియజేసినబసవపున్నా రెడ్డి



బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 20 (అఖండ భూమి న్యూస్): వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలు మోదుగుల వేణుగోపాల్ రెడ్డి లేళ్ల అప్పి రెడ్డిని కలసి ధన్యవాదాలు తెలియజేసిన మోదుగుల బసవపున్నారెడ్డి తనయులు శ్రీరామ్ రెడ్డి

## అవినీతి అవకతవకలకు కేరాఫ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం..

నకిలీ సర్వే నెంబర్ లతో బోగస్ రిజిస్ట్రేషన్ లు

ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి




**రాపూర్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** రాపూరు అవినీతి అక్రమాలకు రాపూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేరాఫ్ గా మారిందని పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి నేరుగా పనుల కోసం వెళితే రోజుల తరబడి తిప్పుకుంటునటువంటి సంఘటనలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన సమయంలోను, అలాగే రాపూరు రిజిస్టార్ పరిధిలో ఉండి ఎక్కడి నుండైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చనే నిబంధన అమలులో ఉన్న కాలంలో జరిగిన డాక్యుమెంట్లను ఆధారం చేసుకుని చేసే రిజిస్ట్రేషన్ల విషయంలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పూర్తిస్థాయిలో రిజిస్టార్లు అందుబాటులో లేని సమయంలో ఇంచార్జిలుగా వ్యవహరించిన వారు ధనార్జనే ధ్యేయంగా అడ్డగోలుగా నిబంధనలు పాటించకుండా పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని రిజిస్ట్రేషన్ తతంగాలు పూర్తి చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కార్యాలయంలో ఉద్యోగులు ప్రవేట్ వ్యక్తులను పెట్టుకొని పొలాలు రిజిస్ట్రేషన్ ను వీఆర్వోల సంతకాలతో

## సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తాతపూడి అబ్బులు.




**ఆలమూరు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** విజయవాడలో శ్రీ గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ ప్రతిభావంతుల ఎంపికల కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన సీనియర్ గ్రాండ్ మాస్టర్ తాతపూడి అబ్బులను నంది అవార్డు గ్రహీత గా ఎంపిక చేశారు.సినీ హీరో మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ భానుచందర్ చేతుల మీదగా ఈ అవార్డును అబ్బులకు అందించారు.ఈ సందర్భంగా వైఎం కె అకాడమీ ఫౌండర్ గల్లా ప్రకాశరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ విభాగాలలో అనేక పోటీలలో గుర్తింపు పొందిన ఒక వ్యక్తి అబ్బులని ఆయన అన్నారు.కార్యక్రమంలో వైఎంకె గ్రాండ్ మాస్టర్ ఎం శ్రీనివాసు, కార్యక్రమ నిర్వాహకులు గల్లా రూపస్ పాల్, తదితరులు అబ్బులను అభినందించారు.

# చాకలిపేటలో సుపరిపాలనలో తొలి అడుగు

19 వ రోజు జోరుగా ప్రచారం

అందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

ఎంతమంది పిల్లలు బడికివెళ్తే ఎంతమందికి తల్లికివందనం

టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు





**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పాడేరు చాకలిపేటలో ఆదివారం ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు అధ్యర్యంలో 19 వ రోజు ఘనంగా నిర్వహించడం నిర్వహించారు అనంతరం రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ఇందులో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే తల్లికి వందనం,దీపం పథకం,అన్నక్యా%శీ%టీన్లు,మెగా డిఎస్సి, ద్వారా 16437 ఉపాధ్యాయ ఉద్యోగాలకు రూపకల్పనా చేసిందన్నారు . వర్గీకరణ,బీసీ సంక్షేమ%శీ%, గుంటలులేని రోడ్లు,సబ్సిడీ విద్యుత్, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళ సంక్షేమం, పోలవరం నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటి ఏన్నో విజయాలు సాదించమన్నారు. వైసీపీ అయంలో అమ్మఒడి ఇద్దరి పిల్లలకు ఇస్తామని ఒక్కరికే ఇచ్చి ప్రజలను అందరినీ మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎంతమంది పిల్లలు బడికి వెళ్తుంటే ఎంతమందికి తల్లివందనం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇస్తున్నారన్నారు రాబోయే కాలంలో మరింత అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యంగా గిరిజన ప్రాంతం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్,యువ నాయకులు వనుము సురేంద్ర,నగేష్, పచ్చ బుజ్జి,దేవి,దుర్గా,చందన,జన, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానం వేమిరెడ్డి



– ఘనంగా గాండ్ల తెలికుల కులస్థుల ప్రతిభా పురస్కారాల అందజేత

– ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తాం

– పోటీతత్వం పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపతాయి

– ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని, ప్రతి నిత్యం పిల్లల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని పరమేశ్వరీ కల్యాణ మండపంలో అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు సహాయ సహకారాలతో 10, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేతలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం గాండ్ల కులానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గాండ్ల తెలికుల కులస్థులలో 10, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి అఖిల గాండ్ల, తెలికుల కులస్థుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేశారు. అవార్డులు అందిస్తూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని ప్రోత్సహిస్తున్న సంఘ సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రోసు గోపాలయ్య, అనంతరం ఆయన కుమారుడు సుబ్బారావు అసోసియేషన్ తరపున మంచి సేవలు అందిస్తున్నారని చెప్పారు. తనకు చదువు అంటే ఎంతో ఇష్టమని, అందుకే పేద పిల్లల కోసం ప్రత్యేకంగా స్కూల్ ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. గాండ్ల కులస్థుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు , నారా లోకేష్ కట్టుబడి ఉన్నారన్నారు. ఈ సందర్భంగా గోపాలయ్య తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వృద్ధాశ్రమంలో తాను చేసిన కార్యక్రమాలను వివరించారు. గాండ్ల, తెలికుల కులాల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ కింద పరిశ్రమల ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. తప్పకుండా ప్రభుత్వం తరఫున ఏం చేయగలమో చేస్తామని స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులను ప్రోత్సహించేలా అవార్డులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కులాన్ని బలోపేతం చేసుకుంటూనే వారికి ప్రోత్సాహకాలు అందజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు క్రమం తప్పకుండా పురస్కారాలు అందిస్తున్నామన్నారు. సుమారు 31 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వీటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు మంచి స్థాయికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గిద్దలూరు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి హర గోపాల్, కుల సంఘ నాయకులు, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, గుడి హరిరెడ్డి, ముంగమూరు చైతన్య, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యాధికారి శర్మ సూచనలు,,

**సీతారామపురం. జూలై 20 (అఖండ భూమి న్యూస్):** సీతారామపురం మండల పరిధిలో ఉన్న రెండు పశువైద్యశాలలో గొర్రెలు, మేకలు, బర్రెలు, ఎద్దులు గలవారికి పశువైద్యాధికారి ఎస్ వి రాఘవేంద్ర శర్మ పలు సలహాలు, సూచనలు తెలిపారు, జులై మాసం నుండి పడే వర్షాలకు పశువులలో లంపి స్కిన్ వ్యాధి వస్తుంది, ఈ వ్యాధి నివారణకు ఈనెల 30వ తేదీ వరకు ఉచిత టీకాలు మా హాస్పిటల్ యందు సిబ్బంది ఉచితముగా టీకాలు వేయబడును అని రైతులకు తెలిపారు, మూడు నెలలు వయసు పైబడిన ఆవు దూడలు, ఎద్దులు లకు ఖచ్చితంగా వేయించవలెనని తెలిపారు, పశువులు ఏవైనా రాలేక జబ్బులతో ఉన్న వాటికి మా సిబ్బంది ఇంటి దగ్గరికి వచ్చి టీకాలు వేయబడును అని తెలియజేశారు, గతంలో పశువుల హాస్పటల్ సిబ్బంది రైతులను చాలా ఇబ్బంది పెట్టినారని, నిర్లక్ష్య సమాధానం చెబుతూ కొన్ని పశువులు మృత్యువాత పడడం జరిగిందని మీడియా వారికి కూడా రైతులు వారి ఇబ్బందులు తెలియజేశారు, అప్పుడు కూడా పశువులు గల రైతులకు ఆ హాస్పిటల్ లో ఎందుకు కేవలం ఒక గోపాలమిత్ర అనే ఉద్యోగి మాత్రమే రైతులకు సలహాలు ఆ ఇంజక్షన్లు కూడా ఇస్తున్నారు అని రైతులు తెలియజేయడం జరిగినది, ప్రభుత్వ పరంగా వచ్చిన సిబ్బంది ఉద్యోగాలు చేస్తూ జబ్బులతో పశువులను తోలుకు వచ్చిన రైతులను నిర్లక్ష్య సమాధానాలతో వారిని బెంబేలెత్తిస్తున్నారు, గతంలో పశువులకు సరిగా వైద్యం అందక రైతులు ఉదయగిరికుపోయి అక్కడ డాక్టర్లు సలహాలు తీసుకొని మందులు తీసుకుని వచ్చేవారు, కానీ ఇప్పుడు వచ్చిన పశువైద్యాధికారి ఎప్పటికప్పుడు రైతులను అప్రమతం చేస్తూ పశువులకు వచ్చిన జబ్బులను ముందుగా గ్రహించి, రైతులకు సలహాలు సూచనలు ఇచ్చి పశువులను జబ్బులు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోమని రైతులు సలహాలు ఇస్తూ, జబ్బులకు సంబంధించిన మందులు ఇస్తూ రైతులకు ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని పశువులు



గల రైతులు తెలిపారు,

# ఓపెనింగ్ రోజే స్కూలుకి పరిమితమైన ఉపాధ్యాయుడు తర్వాత టీచర్ లేక గిరిజన విద్యార్థులు గ్రామంలోనూ కొండ ప్రాంతంలోనూ విచ్చలవిడిగా ఆటలాడుకునే పరిస్థితి

**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు ఎంత ఘోరం%అఱఅ% ఎంత అన్యాయం %అఱఅ%ఇదేనా గిరిజన విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం ఇస్తున్న భరోసా ఇదేనా??? వెంటనే అటు దేరుపాడు గ్రామానికి మరియు గుమడంగి గ్రామానికి ఉపాధ్యాయులను నియమించి గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి సిపిఎం పార్టీ డిమాండ్ కొమరాడ మండలంలో నయా పంచాయతీ దేరు పాడు గ్రామంలో మరియు పూ దేస్ పంచాయితీ గుమడంగి గ్రామంలో జరిగిన యదార్థ సంఘటన దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి ఆదివారం కొమరాడ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మన్యం జిల్లా కొమరాడ మండలం మారుమూల గిరిజన నయా పంచాయితీ పరిధిలో దేరుపాడు అనే గ్రామం లో 35 కుటుంబాలు గిరిజన ప్రజలు జీవిస్తున్నారు ఈ గ్రామంలో గిరిజన సంక్షేమ ప్రభుత్వ పాఠశాల పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో నుండి గతంలో ప్రారంభించడం జరిగింది దీనికి సంబంధించి ఈ గ్రామంలో మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 25 మంది విద్యార్థులు ఈ గ్రామంలో చదువుతూ ఉన్నారు ఈ లాంటి సందర్భంలో వేసవి సెలవులు అనంతరం ఓపెనింగ్ రోజు టీచర్ ఆదినారాయణ గారు వచ్చి ఒక ఐదు మంది పిల్లలను జాయిన్ చేసుకొని బదిలీపై వెళ్లిపోయిన తర్వాత ఇంతవరకు ఏ ఉపాధ్యాయుడు మా గ్రామానికి రాకపోవడంతో గిరిజన విద్యార్థులు చదువు లేక గ్రామం చుట్టూ కొండ ప్రాంతం చుట్టూ తిరిగే పరిస్థితి ఉందని గ్రామానికి చెందిన హెచ్ తవిటమ్మ హెచ్ కృష్ణ హెచ్ శ్రీను ముసిరి ఈ విషయం నాకు తెలియజేశారు కాబట్టి ఇప్పటికైనా ఈ గేరుపాడు గ్రామానికి ఒక ఉపాధ్యాయుని నియమించి అన్ని విధాలుగా గిరిజన విద్యార్థులకు గాను మెరుగైన విద్య అందించాలని అలాగే కొమరాడ మండలం పూడే సు



పంచాయతీ కి చెందిన గుమడంగి గ్రామంలో 20 మంది విద్యార్థులు ఆ గ్రామంలో స్కూల్ లేక రహదారి సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి గుమడింగి గ్రామంలో స్కూల్ నియమించి 20 మంది విద్యార్థులకు ఆదుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన నాగేశ్వరావు తో పాటు కొంతమంది గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ లో ఐటిడిఏ పిఓ కి మరియు పిడి సుధారాణి మేడం కి తెలియజేయగా వెంటనే డిడి తో పిఓ గారు ఈ విషయంపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగిందని అలాగే స్వయంగా మేము డిడి మేడం కి 20 మంది విద్యార్థుల పేర్లు కూడా డిడి మేడంకి ఇవ్వడం జరిగిందని అయితే డిడి మేడం వెంటనే డీఈవో తో మాట్లాడుతానని చెప్పడం జరిగింది కానీ నేటి వరకు ఎటువంటి స్పందన లేదని అలాగే ఆ గ్రామానికి కూడా ఏ అధికారి కూడా సందర్శించిన పరిస్థితి ఉందని కాబట్టి వెంటనే ఈ గ్రామానికి ఉపాధ్యాయిని నియమించాలని అలాగే దేర్పాడు గ్రామానికి కూడా ఉపాధ్యాయుని నియమించాలని ఈ రెండు గ్రామాల గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కోరుతున్నాం ఎందుకంటే ఈరోజు మాట్లాడితే అటు పాలకులు ఇటు ఐటిడిఏ కి సంబంధించి గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది నిధులు ఖర్చు పెడుతున్నామని చెప్పుతున్న నేపథ్యంలోగిరిజనుల విద్యార్థులు చదువుకోమని ఒకవైపు పాలకలు చెబుతున్న నేపథ్యంలో ఈరోజు గిరిజన విద్యార్థులకు చదువు నుండి దూరం చేసే విధంగా ఈరోజు అధికారుల తీరు ఉందని కాబట్టి ఇప్పటికైనా అటు దేర్పాడు గ్రామ విషయంలోనూ ఇటు గు మడంగి గ్రామ విషయంలోను వెంటనే అధికారులు స్పందించాలని లేనియెడల దేరిపాడు మరియు గుమడంగి గ్రామ ప్రజలతో కలిసి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా అటు పాలకులకు ఇటు ఐటీడీఏ అధికారులకి విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు పో లయ్య సుబ్బారావు చినబాబు జగ్గారావు రామారావు పాల్గొన్నారు దేర్పాడు గ్రామంలో ఉపాధ్యాయులు లేక పిల్లలు స్కూల్కు వచ్చి అలా కూర్చొని వెళ్లిపోతున్న ఫోటో వీడియో స్కూలు గురించి మాట్లాడుతున్న గ్రామానికి చెందిన శ్రీను తవిటమ్మ ఫోటో వీడియో అలాగే గుమ్మడింగి గ్రామం యొక్క స్కూల్ గురించి గ్రామం గురించి తెలియజేస్తున్న నాగేశ్వరావు యొక్క వీడియో అలాగే ఆ గ్రామానికి సంబంధించిన విద్యార్థుల ఫోటో వీడియో అలాగే సిపిఎం పార్టీ గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతున్న ఫోటో వీడియో చూడగలరు

## వేమిరెడ్డి దంపతులతో కలిసి కామాక్షమ్మకు ఆషాడమాస సారె సమర్పించిన చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**జొన్న వాడ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** జొన్నవాడలో వెలిసిన శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి దంపతులతో కలిసి బుచ్చిరెడ్డి పాలెం చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . ఆషాడ మాస సారె సమర్పించారు. ఆదివారం అమ్మవారి ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సారెను తలపై మోసుకుంటూ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా శాకంబరీ అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు వేదాశీర్వాదాలు అందుకుని, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం కౌన్సిలర్లు ఆలయ అర్చకులు, అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కు పెద్ద చెరువు తాండ నుండి నాటు సార సరఫరాచేస్తున్నవ్యక్తి పై కేసు నమోదు




వరప్రసాద రావు తెలిపారు

**శ్రీశైలం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం టోల్గేట్ వద్ద శ్రీశైలం సీఐ జి .ప్రసాదరావు మరియు వారి సిబ్బంది రఘునాథుడు, నాను నాయక్, బాలకృష్ణ, రంగన్న, వెంకటనారాయణ వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆత్మకూరు మండలం పెద్ద చెరువు తండా కు చెందిన ఆర్తి అంకన్న అనే వ్యక్తి శ్రీశైలం లో నాటు సారా విక్రయించేందుకు తీసుకుని స్తుండగా శ్రీశైలం టోల్గేట్ వద్ద తనిఖీల్లో భాగంగాఅంకన్నను తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న ఆరు లీటర్ల, నాటు సారాయిని తీసుకొస్తున్న మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని అంకన్న పై కేసు నమోదు చేసి అంకన్నను రిమాండ్ నిమిత్తం ఆత్మకూర్ కోర్టు నందు ప్రవేశ పెట్టడం జరిగింది అని సీఐ జి వరప్రసాద రావు తెలిపారు

# ఘనంగా అఖండ ధ్యాన మహా యజ్ఞం



**సూర్యాపేట, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అఖండ ద్యానం వలన ఆత్మశుద్ధి,ఆత్మ పరిశీలన,అద్భుతమైన సంకల్ప శక్తి కలుగుతుందని జహీరాబాద్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరంలో ఈనెల 19న మధ్యాహ్నం మూడు గంటల 33 నిమిషాలకు ప్రారంభమైన ధ్యానము 24 గంటల పాటు ఏకధాటిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆరోగ్యానికి కావలసిన ప్రశాంతత, మానసిక ఏకాగ్రత, ఈ ధ్యానం వల్ల లభిస్తుంది అన్నారు. సూర్యాపేట మొత్తం ధ్యాన జగత్, శాకాహార జగత్ కావాలని తెలిపారు. శాఖాహారంతో జీవిత ఆయు ప్రమాణాన్ని పెంచుకోవచ్చు అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 మంది ఈ 24 గంటల ధ్యాన మహా యజ్ఞం లో పాల్గొన్నారు. ఈ ధ్యాన మహా యజ్ఞం లో పిరమిడ్ మాస్టర్లు జానేశ్వర్,పాటి సంధ్యారాణి, గాయత్రిలు నిద్ర,ఆహారాలు తీసుకోకుండా 24 గంటల పాటు ధ్యానం చేశారు. ఇంకొంత మంది 10 గంటల పాటు ఏకధాటిగా ద్యానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం అధ్యక్షులు తోట నాగమణి,ప్రధాన కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు కోశాధికారి చందా విశ్వం,ఉపాధ్యక్షులు రవి చంద్ర,సహాయ కార్యదర్శి దయా సాగర్, ధ్యానులు వీరబాబు, తోట సత్యనారాయణ,గుండా సువర్ణ, కేదారేశ్వరి, మానుపురు జ్యోతి, సరిత, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఘనంగా అఖండ ధ్యాన మహా యజ్ఞం అఖండ ద్యానం వలన ఆత్మశుద్ధి,ఆత్మ పరిశీలన,అద్భుతమైన సంకల్ప శక్తి కలుగుతుందని జహీరాబాద్ సీనియర్ పిరమిడ్ మాస్టర్ జ్ఞానేశ్వర్ తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరంలో ఈనెల 19న మధ్యాహ్నం మూడు గంటల 33 నిమిషాలకు ప్రారంభమైన ధ్యానము 24 గంటల పాటు ఏకధాటిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆరోగ్యానికి కావలసిన ప్రశాంతత, మానసిక ఏకాగ్రత, ఈ ధ్యానం వల్ల లభిస్తుంది అన్నారు. సూర్యాపేట మొత్తం ధ్యాన జగత్, శాకాహార జగత్ కావాలని తెలిపారు. శాఖాహారంతో జీవిత ఆయు ప్రమాణాన్ని పెంచుకోవచ్చు అన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 మంది ఈ 24 గంటల ధ్యాన మహా యజ్ఞం లో పాల్గొన్నారు. ఈ ధ్యాన మహా యజ్ఞం లో పిరమిడ్ మాస్టర్లు జానేశ్వర్,పాటి సంధ్యారాణి, గాయత్రిలు నిద్ర,ఆహారాలు తీసుకోకుండా 24 గంటల పాటు ధ్యానం చేశారు. ఇంకొంత మంది 10 గంటల పాటు ఏకధాటిగా ద్యానం చేశారు. ఈ కార్యక్రమంలో శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం అధ్యక్షులు తోట నాగమణి,ప్రధాన కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు కోశాధికారి చందా విశ్వం,ఉపాధ్యక్షులు రవి చంద్ర,సహాయ కార్యదర్శి దయా సాగర్, ధ్యానులు వీరబాబు, తోట సత్యనారాయణ,గుండా సువర్ణ, కేదారేశ్వరి, మానుపురు జ్యోతి, సరిత, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్యటనను అడ్డుకున్న బిజెపి శ్రేణులు



**ఆత్మకూరు యం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిర్వహించిన ఉదయం కాలినడక కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాల ముందు, ప్రభుత్వ భూమిలో, చెరువు శిఖంలో ఇందిరమ్మ తిండ్ల నిర్మాణానికి ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. చెరువులో కూడా ఇంద్రమ్మ ఇల్లు కట్టుకోవచ్చని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఐలయ్య సమాధానం ఇచ్చారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఎలా పర్యటిస్తారని వారు ప్రశ్నించారు. నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా కాంగ్రెస్ కార్యకర్తలకే మంజూరు చేశారని ఆరోపించారు. ఇతర నియోజకవర్గాలకు చెందిన వారికి ఆలేరు నియోజకవర్గంలో ఎలా మంజూరు చేస్తారని నిలదీశారు. పునాది గాని కాలువ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని అన్నారు. రైతులకు సాగునీరు ఎందుకు ఇస్తలేరని ప్రశ్నించారు. విద్యార్థుల సమయ పాలనకు అనుకూలంగా గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన కింద ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయల సహాయం చేస్తుంటే, ఇందిరమ్మ ఇల్లు అని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైపు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అభివృద్ధి చేస్తూ, ప్రజల మండలాలు పొందడం జీర్ణించుకోలేని బిజెపి వారు ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం తగదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎనిమిది మంది ఎంపీలు బిజెపికి ప్రాతినిధ్యం వహిస్తూ, ముగ్గురు కేంద్ర మంత్రులుగా పని చేస్తున్నప్పటికీ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో బిజెపి ఎంపీలు, మంత్రులు వైఫల్యం చెందారని ఆరోపించారు. బిజెపి శ్రేణులు ముందుగా తమ పార్టీ, ఎంపీలను, మంత్రులను రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసే విధంగా ఒత్తిడి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు...

## ఉదయం కాలినడకలో భాగంగా ఇందిరమ్మ

## ఇండ్ల నిర్మాణం, ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రభుత్వ విప్ బీర్ల



**ఆత్మకూరు ఎం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో%జూ% ఆదివారం నాడు ప్రభుత్వ విప్, అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఉదయం కాలినడక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వార్డుల్లో ఉన్న సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఇల్లు లేని పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం నిరంతర కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డులను ప్రజలకు అందిస్తూ, ప్రజా ప్రభుత్వం భరోసా ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్ లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని,వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనీలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు.గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని,మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు.అదేవిధంగా,ఇందిరమ్మ ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు.అదే విధంగా పలు కాలనీల్లో ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు లేవని వాటిని పరిశీలించి విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని అధికారులకు సూచించారు..

## 3 జతల బట్టలు, విరిగిపోయిన రబ్బరు చెప్పులు, 732

## రూపాయల బ్యాంక్ బ్యాలెన్స్ కలిగిన పద్మశ్రీ అవార్డ్ గ్రహీత వీరే



**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఒరిస్సా లో కొస్లీ భాషలో ఒక అద్భుతమైన కవి .ఇప్పటి వరకు 20 గ్రంధాలు రాసారు. సంబల్పూర్ విశ్వవిద్యాలయంలో ఈయన రాసిన పుస్తకాలనే విద్యార్థులకు బోధిస్తున్నారు. ఈయన పేరు మీద ఒక భారీ గ్రందాలయం ఉంది. దాని పేరు హల్దార్ 2. అతని పేరు హల్దార్ నాగ. పద్మశ్రీ కోసం ఢిల్లీకి రావడానికి నా దగ్గర అంత డబ్బులేదు అని, ఆ అవార్డ్ ను పోస్టు లో పంపాలని కోరింది వీరే....

## ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు





**మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మవారి కృప వల్ల జిల్లాలో వర్షాలు అనుకున్న స్థాయిలో కురవాలని రైతులు పాడిపంటలతో మరియు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో మెలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది శ్రీనివాసరావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ నల్ల పోచమ్మ దేవి దేవస్థానం గ్రామం బోరంచ అమ్మవారికి పంచామృత అభిషేకం



**నారాయణఖేడ్ ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీ నల్ల పోచమ్మ దేవి దేవస్థానం గ్రామం బోరంచ అమ్మవారికి పంచామృత అభిషేకం అలంకరణ మహా మంగళహారతి మహా నైవేద్యం నిర్వహించడం జరిగింది ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి ఓం శ్రీమాత్రే నమః ప్రజలు భారీ సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నటకు వెళ్ళుచున్నారు.

## నూతన శాలివాహన గ్రామ కమిటీ ఎన్నిక



**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామంలో ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (శాలివాహన) ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కోరుతూరి ఉపేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు కుమ్మర సంఘానికి పూర్వకాలం నుండి సేవలు అందిస్తున్న దరిపల్లి ప్రవీణ్ కుమార్ సూచనలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. కుమ్మరలు రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. కుమ్మర సంఘం ప్రతినిధులు సాంప్రదాయాలకు నిలయంగా ఉండాలని సూచించారు. కుమ్మరలు ఐక్యమత్యంగా ఉన్నప్పుడు అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. యువతలో నేతృత్వ లక్షణాలను ప్రోత్సహించే, కుమ్మర సమాజాన్ని మత్తుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న కుమ్మర్ల ఐక్యతకు అవకాశం ఏర్పడిందని అన్నారు. నూతన సమాజానికి కొత్త శకం ప్రారంభమైందని చెప్పారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా గంగాధరి పరమేష్, ఉపాధ్యక్షులుగా సాయికిరణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ కుమ్మర సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాధరి సత్తయ్య, మహేందర్, పరమేష్, శ్రావణ్ కుమార్, మల్లేష్, శివప్రసాద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

## బిక్షపతిని పరామర్శించిన ఎమ్మెల్యే ఐలయ్య



**మోటకొండూర్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ఉపాధ్యక్షులు బిక్షపతి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం నాడు బిక్షపతి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నూనె ముంతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి, మండల నాయకులు భూమండ్ల శ్రీనివాస్, బాల్దే రామకృష్ణ, సీనియర్ నాయకులు ఏకు సంజీవరెడ్డి, ఓర్సు యాదగిరి, కొమ్మగాని బిక్షపతి, బొడిగే లక్ష్మయ్య, బచ్చే రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, బొడిగె మధు, బచ్చే లింగస్వామి, పల్లపు దుర్గేష్, గంధమల్ల చంద్రయ్య, పిట్ల అంజయ్య, గండికోట దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు....

## దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్లు నిర్వ ర్వహిస్తున్న శాశ్వత అన్న ప్రసాద వితరణకు విరాళం



**శ్రీశైల అజూలై 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,116/–లను యం. సాయినాథరెడ్డి, పులివెందులవారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## ముద్రగడ గిరిబాబు ను ఫోన్లో పరామర్శించిన వైయస్ జగన్



**ప్రత్తిపాడు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి వైసిపి పొలిటికల్ సభ్యులు ముద్రగడ పద్మనాభం కాకినాడ లో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడడంతో ముద్రగడ తనయుడు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును ఫోన్లో మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో గిరిబాబు ను పరామర్శించి ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి మెరుగైన వైద్యం కోసం ఎంతైనా సహాయ సహకారాలు అందిస్తానని గిరిబాబుకు వైయస్ జగన్ హామీ ఇచ్చారు. గిరిబాబు మాట్లాడుతూ తన తండ్రి ఆరోగ్యం పట్ల ప్రజలందరూ ఆందోళన చెందవద్దని పార్టీలకి అతీతంగా తన తండ్రిని పరామర్శించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా తండ్రి ఆరోగ్యం పట్ల ఎటువంటి ఇబ్బంది వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి నాకు హామీ ఇవ్వడం పట్ల వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా కృతజ్ఞతలు తెలిపారు

## వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల కమిటీ లను బలోపేతం చేస్తాం

– పెన్షన్ దారుల పట్ల ప్రభుత్వ మోసాన్ని ఎండగడుతాం

– ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అధికారం లోకి వచ్చిన వెంటనే వికలాంగుల పెన్షన్ 6 వేలు,ఇతర చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ 4 వేలు పెంచుతామని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా ఇచ్చిన హామీని అమలు చేయకుండా, పెంచిన పెన్షన్ లను ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని ఇక ప్రజల్లో ఎండగడుతామని అందుకు వికలాంగుల, చేయూత పెన్షన్ దారులను సంఘటితం చేయడానికి కమిటీ లను బలోపేతం చేస్తామని తెలియ జేస్తున్నాం అని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ తెలిపారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజీవ్ నగర్, హారిజనవాడలో వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సమావేశాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇంఛార్జి మంథని సామ్యేల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు రాజనర్సు, శివరాజ్, కుమారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యూ పి స్ సి సిద్ధమయింది








**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మూడు దశల పోరాటానికి పిలుపు నిచ్చింది యూపియస్ మూడు దశ పోరాట కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఐబీ వద్ద సమావేశం నిర్వహించి యూ పి స్ సి సంగారెడ్డి జిల్లా నాయకత్వం ఉపాధ్యాయులకు పిలుపు మొదటి దశ – జూలై 23 %డ 24 (మండల స్థాయిలో యంరో లకు మెమొరాండం సమర్పణ) రెండవ దశ – ఆగస్టు 1 ( జిల్లా కేంద్రంలో భారీ ధర్నా) మూడవ దశ – ఆగస్టు 23 (రాష్ట్ర స్థాయిలో మహా ధర్నా) ప్రెస్ మీట్ లో పాల్గొన్న వారు టీపీటీఫ్ నాయకులు యమ్.లక్ష్మయ్య యాదవ్, యమ్.సోమ శేఖర్, భూమి శ్రీనివాస్ ఎండీ.నాజర్ పటేల్ సీహెచ్.విజయ భాస్కర్ డి.జగన్నాథం మేకల శ్రీనివాస్ జి.మల్లికార్జున్ బానోతు రవీందర్ టీ యూ ఫ్ నాయకులు బి.సాయిలు శ్రీనివాస్ రావు రవికుమార్జి చందర్ రాథోడ్ యూ పి య సి సంగారెడ్డి జిల్లా

## అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ చామల



**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** మహంకాళి అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా ఆదివారంనాడు సికింద్రాబాద్లోని మహంకాళి అమ్మవారిని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలోని బండ వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు....

## వాహనాలు తనిఖీ చేపడుతున్న భీంగల్ పోలీస్



**బాల్కొండ నియోజకవర్గం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** భీమ్గల్ మున్సిపల్ పరిధిలో అంబేద్కర్ చౌరస్తాలో భీంగల్ పోలీస్ ద్వారా వాహనాల తనిఖీ చేపట్టడం జరిగింది తనిఖీలు పలు వాహనాలకు ఆర్ సి బుక్ లేకుండా మరియు లైసెన్స్ లేకుండా వాహనాలు నడుతురని అందుకే తనిఖీలు చేపడుతున్నామని సంబంధిత పోలీస్ అధికారి తెలిపారు పేపర్ లేని వాహనాలకు పోలీస్ టౌన్ కి తరలిస్తున్నామని లైసెన్స్ లేని వాళ్లకు జరిమానా చేస్తున్నామని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాళ్లకు జైలుకి పంపడం జరుగుతుందని తెలిపారు ఈ వాహనాల తనిఖీలు జ మీదతోపాటు సిబ్బంది పాల్గొన్నారు

## టైర్ల పరిశ్రమను పరిశీలించిన ప్రభుత్వ విప్ బీర్ల



**మోటకొండూర్ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టైర్ల పరిశ్రమను ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య సందర్శించారు. తాజాగా పలు యూట్యూబ్, సామాజిక మాధ్యమాలలో వస్తున్న కథనాల ఆధారంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశ్రమను పరిశీలించారు. అక్కడ జరిగే క్రియలను వీక్షించారు. రైతులకు ఎంతవరకు ఇబ్బంది కలుగుతుందని పరిశీలించారు, కంపెనీ ఏర్పాటుకు గతంలో అనుమతి తీసుకున్నారా, ఇప్పటి ప్రభుత్వంలో పరిశ్రమకు అనుమతి తీసుకున్నార అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. గతంలో తీసుకున్న అనుమతిపై పరిశ్రమ ఏర్పాటు అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై, తమపై, ముఖ్యమంత్రి పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. నాటి గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ గ్రామసభల ద్వారా ఆ ఆ పరిశ్రమ ఏర్పాటు కోసం అనుమతులు ఇవ్వడంతో పాటు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. పరిశ్రమలో అన్ని ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ తో చరవాణిలో మాట్లాడి కాలుష్య నియంత్రణ అధికారులతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ఈ ప్రాంతంలో ఏర్పడిన కంపెనీల అనుమతిపై విచారణ జరిపించాలని ఆదేశించారు, జరుగుతున్న కాలుష్యంపై పూర్తి విచారణ జరపాలని సూచించారు, పరిశ్రమల ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఉంటే పరిశ్రమను మూసివేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మేధార్ గౌడ్. తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు...

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** క్రీడా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ మైసమ్మ తల్లికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుటుంబ సభ్యులు తో సహా బోనాలు సమర్పించడం జరిగింది. మైసమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని కామారెడ్డి ప్రజలు కూడా సుఖశాంతులతో అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది. కార్యక్రమంలో చంద్రం శంకర్, శ్రీనివాస్, హరీష్, రాములు, నర్సింలు, మహేష్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆసరా పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సదస్సును జయప్రదం చేయండి

ఎమ్మెస్పి, విహెచ్పిఎస్ ల పిలుపు..



**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఆసరా పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 22న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి అన్ని రకాల ఆసరా పెన్షన్ దారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా లోడి ధనుంజయ గౌడ్ లు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వికలాంగులకు 4000 రూపాయల నుండి 6000 కు, వృద్ధులు, వితంతువులు, ఇతర పెన్షన్ దారులకు 2000 నుండి 4000 రూపాయలను పెంచాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్, విహెచ్పిహెచ్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి అన్ని రకాల ఆసరా పెన్షన్ ధరలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కవి బైరపాక స్వామి, నాయకులు బిపి నగర్ లక్ష్మణ్, సుక్క రామస్వామి, కందుల రామచందర్, బాబు, సుక్క పరశురాములు, మాతయ్య, స్వామి, గూడెం శ్రీను, తదితరులు పాల్గొన్నారు....

## మెట్రో రైల్ రెండో దశ సాధించేందుకు ఎంపీలు పరస్పరం సహకరించుకోవాలి





ఉపముఖ్యమంత్రి భట్టి పిలుపు..

**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి అత్యంత ప్రాముఖ్యత కలిగిన మెట్రో రైల్ రెండవ దశ సాధించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం ఎంపీలు పరస్పరం సహకరించుకొని విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నాడు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేయవలసిన కృషిని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, కొండ విశ్వేశ్వరరావు, కాంగ్రెస్ ఎంపీలు, తదితరులు పాల్గొన్నారు...

## బతుకమ్మ కుంట మురుగునీరుతో దుర్వాసన



**జనగామ జూలై 20 (అఖండ భూమి న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని బతుకమ్మ కుంట లోకి పట్టణంలోని మురుగునీరు, ఇతర వ్యర్థ పదార్థాలతో నిండి దుర్వాసన వస్తుందని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్, పండుగ నరేష్, సల్ల మహేష్, లకన్ సింగ్, బింగి నరసింహులులు అన్నారు. ఆదివారం నాడు వారు మాట్లాడుతూ ఈ విషయమై మున్సిపల్ అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి, సమస్య పరిష్కారం చేయకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో ఇస్తామని హెచ్చరించారు....

## పలు కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన బీర్ల ఫౌండేషన్





**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గాదపాక బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందజేశారు. అనంతరం బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల నరసింహా అనారోగ్యంతో మరణించిన ఆమె కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబానికి బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ సభ్యులు కొంత సిద్దార్థ, మాజీ సర్పంచ్ గ్యాదపాక దానయ్య, సాంబులు, యాదగిరి, ఎస్సీ సెల్ నాయకులు ముద్దేపాక గణేష్, సుధాకర్, వినయ్ కుమార్, యాదగిరి, మర్యాల గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రాతిరెడ్డి, మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి శేఖర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొకు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగీ మైసమ్మ గణేష్, మాజీ ఉపసర్పంచ్ ముద్దం శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సంగీచక్రి, శ్రీపతి మల్లేష్, సంగీ పోశయ్య, బుంగపట్ల గోపికృష్ణ, శ్రావణ్, ఎర్రోళ్ల కిరణ్, ఆలీం, జమీల్, నవీన్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## వర్షాలు కురవాలని కప్పతల్లి అట ఆడిన రైతులు





**బాల్కొండ నియోజకవర్గం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** వర్షాలు లేక కప్ప ఆట ఆడి దేవుడికి సమర్పించిన రైతులు విత్తనాలు నాటి ఒక నెల గడుస్తున్న వర్షాలు లేకపోవడం తో మొలిచినా మొలకలు ఎండు మొకం చూపడం తో వర్షాలు కురవాలని భీంగల్ మండలం బాబాపూర్ గ్రామం లో కప్ప తల్లి అట ను నిర్వహించారు. ముందుగా గ్రామం లో ఉన్న ఆలయ దేవత మూర్తులకు జాలాభిషేకం నిర్వహించినా అనంతరం ఒక కర్రకు మధ్యలో కప్ప ను గుడ్డతో కట్టి వేపాకులతో అలంకరించి గ్రామం లో గల ఇంటింటికి వెళ్లారు. అలా వచ్చిన కప్పతల్లికి మహిళ లు పసుపు, కుంకుమలు,వేసి జాలలతో అభిషేకించి మొక్కులు మొక్కుతూ వర్షం పడేల దేవుణ్ణి వేడుకుంటూ అరవాలని వేడుకున్నారు.. కప్ప అరిచి వరుణ దేవుడికి మొరపెట్టడం తో వర్షాలు కురుస్తాయని రైతులు నమ్ముతారు. ఇట్టి కార్యక్రమం లో మున్నూరు కాపు సంఘం రైతులు,కిష్టి బలగంగాధర్, జంబూకపోశెట్టి, రాడే గంగాధర్, గంగ బాపు రాడే మురళి బేతల గంగాధర్, రాహుల్, నవతెజ్, ప్రణయ్, పోగుల లింబాద్రి, నాడ్పి గంగాధర్, , ప్రదీప్, తేజ, ఒల్లం మంద గోవర్ధన్ మోహన్, బెతల రమేష్ గ్రామ,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవం రాయికోడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా మండలం కేంద్రమైన రాయికోడ్ చివర్లో వెలసిన రేణుక ఎల్లమ్మకు ఆషాఢ మాసం పురస్కరించుకొని ఆదివారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ముందుగా అమ్మవారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు దావించి గంటను సమర్పించారు అనంతరం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి రేణుక ఎల్లమ్మకు ఒడిబియ్యం పోసి నైవేద్యాలు పెట్టి మొక్కలు చెల్లించుకున్నారు. వారి కోరికల ప్రకారం అమ్మవారి ఆశీస్సులు వారి కుండాలని కోరుకుంటూ గ్రామస్తులు తెలియపరిచారు

## ఫైర్ కాకర్స్ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్



**యాదగిరిగుట్ట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని బహుపేట గ్రామం స్టేజ, వరంగల్, హైదరాబాద్ జాతీయ రహదారి 163 పై నూతనంగా ఏర్పాటు చేసిన యాదాద్రి ఫైర్ కాకర్స్ నుతంగా ఏర్పాటు చేసిన యాదాద్రి ఫైర్ కాకర్స్ విక్రయ కేంద్రాన్ని ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి అవకాశాల వైపు వెళ్లడం అభినందించ దగిన విషయం అని అన్నారు. స్వయం శక్తితో ఎదిగే యువతను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాకర్స్ బిక్రయ కేంద్ర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు....

## వైష్ణవ సేవా సమాఖ్య ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**యాదగిరిగుట్ట జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ వైష్ణవ సేవా సమాఖ్య ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమం ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసికార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వైష్ణవ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు....

## బండ్రుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు



**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ జన్మదిన సందర్భంగా పలువురు ఆమెను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కిలి ఐలయ్య యాదవ్, నెట్టు శ్రీకాంత్, కరెంటోత్ గోపి, జేట్ట సిద్దులు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ విప్ బీర్లకు వినతి పత్రం అందజేసిన ఎన్ఎస్యుఐ నాయకులు



**ఆత్మకూర్ ఎం జూలై 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఎన్ ఎస్ యు ఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఈఐ మండల అధ్యక్షులు యాస ప్రకాష్, పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిత్తర్ల అనిల్,, జిల్లా ప్రధాన కార్యదర్శి మూటగురు రాజు, రాచమల్ల ప్రసాద్, చేపూరి సోమేశ్వర్, సాయి, బిస్ భాస్కర్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు....

## ఘనంగా ఉమాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ఆలేరు జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు ఆలేరు నియోజకవర్గం లోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. పలుచోట్ల హాస్పిటలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు...

## అన్న క్యాంటీన్ల ద్వారా పేదవాళ్ళకు ఆహారం





**క్రిష్ణగిరి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్థిక స్థోమత లేని వారి కోసం రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా నిరుపేదలకు 5రూపాయలకే ఆహారాన్ని అందించే గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టారని పత్తికొండ ఎమ్మెల్యే కె శ్యామ్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కోయిలకొండ గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిరుపేదల కోసం తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన అన్న క్యాంటీన్ మూసివేసి పేదల కడుపు కొట్టారన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలను నిలిపివేసి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆయన ఆరోపించారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేఈ నందీష్ గౌడ్, పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్, టిడిపి మండల అధ్యక్షులు మ్రరి శ్రీరాములు, గురుస్వామి, రఫీ, కోయిలకొండ సొసైటీ చైర్మన్ నక్క నాగరాజు గ్రామ సర్పంచ్ లక్ష్మి ఈశ్వరయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు





**ఆలమూరు, జూలై 20 (అఖండ భూమి న్యూస్):** అతిరథ, మహారథుల సమక్షంలో ఆదివారం జరిగిన ఆలమూరు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆలమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా కొత్తపల్లి వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్ గా కేతా రాంబాబు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారికి అభినందనలు తెలిపారు. అందరికీ అందుబాటులో ఉంటూ తగిన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కొత్తపేట జనసేన పార్టీ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణ రెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఆకుల రామకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీనివాస్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిలువూరి సతీష్ రాజు,సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు, కొత్తపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, ఆలమూరు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ను , డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావును కలిసిన రాపూరు మార్కెటింగ్ చైర్మన్ ఆవుల వాణి

**వెంకటగిరి జూలై 20 (అఖండ భూమి న్యూస్):** వెంకటగిరి కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఏఎంసీ చైర్మన్ ల జాబితాలో సైదాపురం మండలంకు చెందిన ఆవుల వాణి రాపూరు ఏఎంసి చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా ఆదివారం సాయంత్రం వెంకటగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంకు వెళ్లి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ను, డీసీఎంఎస్ చైర్మన్ గంగోటి నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సైదాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, అమ్మినేని రమేష్ నాయుడు, కేపీ రాజు, సురేంద్ర, రాఘవరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559